


# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

వైఎస్ఆర్ కడప

సోమవారం 08 సెప్టెంబర్ 2025

పేజీలు - 08


సరస్వతి ఒడినుండి...

## సాగు బడిలోకి!!

సాఫ్ట్ వేర్ సిఈఓ"సాగు"బాట

ఆధునిక పద్ధతుల్లో పంట సాగు

పలువురికి శ్రీనివాసరెడ్డి ఆదర్శం



రాజుపాళెం, మేజర్‌న్యూస్: ప్రకృతి వైపరీత్యాలు పంట సాగులో రెక్కల కష్టం భారమవుతున్న పెట్టుబడులతో వ్యవసాయమే దండగ అంటున్నా రోజుల్లో సాఫ్ట్ వేర్ సీఈవో సాగు బాట పట్టి పలువురికి ఆదర్శంగా నిలుస్తున్నాడు పంట సాగులో నష్టాలు తప్ప మిగతా 2పేజీలో

## మెడికల్ కళాశాలలను ప్రైవేటీకరణ చేయడం దారుణం

4లో

# బ్యాంకులు మొండి

రుణాల మంజూరులో బ్యాంకర్ల నత్తనడక

2025-26 ఆర్థిక సంవత్సరంలో రూ.17,603 కోట్ల రుణాలు లక్ష్యం

ఆరునెలలు గడిచిపోతున్నా 30 శాతమే మంజూరు

రైతుల పంట రుణాల మంజూరు 35.30 శాతమే

పంట రుణాల కింద రూ.12,820 కోట్లు టార్గెట్

నేటికి రైతులకు ఇచ్చింది కేవలం రూ.4,526 కోట్లే

మహిళల బ్యాంకు లింకేజ్ రుణాల్లోనూ అదే పరిస్థితి

లక్ష్యం రూ.1016.49 కోట్లు.. ఆగస్టు చివరి నాటికి రూ.424.86 కోట్ల అందజేత



కడప బ్యూరో - మేజర్‌న్యూస్

వ్యవసాయ, పారిశ్రామిక, స్వయం ఉపాధి రంగాలకు రుణాలు ఇచ్చేందుకు బ్యాంకులు మొండికేస్తున్నాయి. రూ.వేల కోట్లు టార్గెట్ చేబుతున్నా వాటిని సాధించేందుకు మాత్రం ఆయా బ్యాంకులు ఆసక్తి చూపడం లేదు. నానా కొర్రీలు చెబుతూ రుణాలు ఇవ్వడమే మానేశారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ వంటి కార్పొరేషన్ల కింద నిరుద్యోగ యువత బ్యాంకు రుణాల కోసం కళ్ళు కాయలు కాచేలా ఎదురు చూస్తున్నారు. కానీ బ్యాంకు అధికారుల సహాయ నిరాకరణ వెక్కిరిస్తోంది. ఫలితంగా ప్రభుత్వం పలు రంగాలపై ఆశించిన ప్రగతి కనిపించడం లేదు. కడప జిల్లాలో 2025- 26 ఆర్థిక సంవత్సరానికి రూ.17,603 కోట్ల రుణాలు ఇవ్వాలని లక్ష్యాన్ని నిర్దేశించుకున్నా..నేటికి 30 శాతం మాత్రమే రుణాలు ఇచ్చినట్లు తెలుస్తోంది. ఇందులో రైతులకు ఇచ్చే పంట రుణాలు కలుపుకుని. దీన్ని బట్టి చూస్తేనే అర్థమవుతుంది బ్యాంకు అధికారుల నడక.. నడత ఎలా ఉందో చెప్పవచ్చు. మిగతా 2పేజీలో




# వైకాపా, టీడీపీలు ప్రజలకు శాపాలు

### ఆప్ జిల్లా కోఆర్డినేటర్ రహంతుల్లా



**వేంపల్లె, మేజర్‌న్యూస్:** వైకాపా, టీడీపీ కూటమి పార్టీలు వేంపల్లె గ్రామ ప్రజలకు శాపంగా మారాయని ఆమ్‌ఆద్మీపార్టీ జిల్లా కోఆర్డినేటర్ రహంతుల్లా ధ్వజమెత్తారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ గత ఐదు నెలలుగా పారిశుధ్య, వాటర్ స్కీమ్ సిబ్బందిలకు జీతాలు చెల్లించలేదని, దీంతో వారు సమ్మె నిర్వహిస్తున్నారన్నారు. వీరికి జీతాలు చెల్లించక పోవడం పాలకులు, అధికారుల నిర్లక్ష్య వైఖరికి నిదర్శనమన్నారు. గత ప్రభుత్వంలో అవినీతి జరిగిందని ఎమ్మెల్సీ రామగోపాల్ రెడ్డి అనేక మార్లు ఆరోపణలు చేశారని, అవినీతి జరిగిన సొమ్ము రికవరీ అయిందా? ఎందుకు ఆయా సిబ్బందికి జీతాలు ఇవ్వలేని స్థితిలో ప్రభుత్వం ఉందని ప్రశ్నించారు. సిబ్బంది సమ్మె కారణంగా ఎక్కడ చూసినా చెత్త చెదారం, వీధుల్లో పారిశుధ్యం అధ్వానంగా తయారైందని, ఈ విషయంపై ఎమ్మెల్సీ మౌనం ఎందుకు వహిస్తున్నారన్నారు. అలాగే గ్రామ ప్రజలు వివిధ రోగాల బారిన పడి తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, కొత్త ఇఓ నియామకం లేక పంచాయతీ పరిధిలో అనేక సమస్యలు తలెత్తాయని మండిపడ్డారు. ఇప్పటికైనా జిల్లా యంత్రాంగం వేంపల్లె గ్రామ పంచాయతీపై ప్రత్యేక దృష్టి సారించి, పారిశుధ్యం, వివిధ సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆప్ సభ్యులు గౌస్, ఖదీర్, సమీర్ తదితరులు పాల్గొన్నారు.

# వినాయకుడికి భక్తిశ్రద్ధలతో పూజలు

### ఏ ఓబాయపల్లిలో 11 రోజుల గణపతి నవరాత్రులు ఘనంగా వాయిద్యాల మధ్య ఊరేగింపుగా గణేశుని నిమజ్జనం



**వల్లూరు, మేజర్‌న్యూస్ :** మండల పరిధిలోని అచ్చింతల ఒబాయపల్లి పాత ఎస్సీ కాలనీలో వినాయక నవరాత్రులు ఈసారి అత్యంత భక్తిశ్రద్ధలతో, ఘనంగా నిర్వహించారు, స్థానికులు ఏకతాటిపై కలసి గణపతి బప్పాను 11 రోజుల పాటు పూజించి, సాంస్కృతిక, భక్తి కార్యక్రమాలతో వాతావరణాన్ని దైవికంగా మార్చారు, 11వ రోజు సాయంత్రం గణపతిని ఊరేగింపుగా తీసుకెళ్లి, భక్తి సంగీతం, వాయిద్యాలతో ఊరేగింపును శోభాయాత్రగా మార్చారు, గ్రామస్థులు, యువత పెద్ద ఎత్తున పాల్గొని నిమజ్జన వేడుకను అద్భుతంగా నిర్వహించారు, ఈ సందర్భంగా నిర్వహించిన లడ్డూ వేలంపాటకు భక్తులు విశేష స్పందన చూపగా ఒక భక్తుడు ప్రసాదం సొంతం చేసుకున్నాడు, అనంతరం స్థానికుల సమాచారం వారు మాట్లాడుతూ మాట్లాడుతూ ఈ కార్యక్రమం ప్రతి ఏడాది భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తుంటాం ఈసారి మరింత ప్రతిష్టాత్మకంగా, అందరి సహకారంతో విజయవంతమైంది అన్నారు, ఎంతో భక్తి శ్రద్ధలతో వినాయకుడికి మేము చేసిన పూజలు ఆయన ఆలకించి మా గ్రామం పై మంచి జరిగేలా చూడాలని కోరుకుంటున్నాము అన్నారు, ఈ కార్యక్రమంలో గాలంకి సుమన్, దాసరి ఆంజనేయ్య, కూరపాటి లోకనాథ్, కూరపాటి రాజా, కొమ్మలపాటి సందీప్, కూరపాటి అమర్ నాథ్, కొప్పుల శివ, చిలుమూరి విజయకుమార్, విశ్వనాథ్, నాగేంద్ర, కూరపాటి వినోద్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు..

# అధ్వానంగా ఉన్న రహదారి



**ఎర్రగుంట్ల, మేజర్‌న్యూస్ :** ఎర్రగుంట్ల మండల పరిధిలోని వై.కోడూరు, టి. సుంకేసుల గ్రామాల మధ్య ఉన్న రహదారి చాలా అద్వానంగా మారింది. వై.కోడూరు, టి.సుంకేసుల, తిప్పలూరు గ్రామాల వరకు ఈ రహదారి రాకపోకలకు చాలా సులువుగా ఉండేది. రైతులు కూడా పండించిన పంటలను పొలాల నుంచి ఇళ్లకు తీసుకొని పోవడానికి ఈ రహదారి అణువుగా ఉంది.గతంలో ఈ రహదారి ఉపాధి హామీ పనుల కింద, పంచాయతీరాజ్ శాఖ ఆధ్వర్యంలో తారు రోడ్డు వేశారు. కానీ ప్రస్తుతం ఈ రోడ్డు గుంతలు బడి గులకరాళ్లు తో నిండిపోయి చాలా అద్వానంగా మారింది. ఈ రోడ్డును మరమ్మత్తులు చేయాలని స్థానిక గ్రామస్తులు కోరుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత శాఖ అధికారులు గ్రామీణ ప్రాంతాలలోని రోడ్లను బాగు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

# బ్యాంకులు మొండి!

**కడప బ్యూరో - మేజర్‌న్యూస్**

వ్యవసాయ, పారిశ్రామిక, స్వయం ఉపాధి రంగాలకు రుణాలు ఇచ్చేందుకు బ్యాంకులు మొండికేస్తున్నాయి. రూ.వేల కోట్లు టార్గెట్ చేబుతున్నా వాటిని సాధించేందుకు మాత్రం ఆయా బ్యాంకులు ఆసక్తి చూపడం లేదు. నానా కొర్రీలు చెబుతూ రుణాలు ఇవ్వడమే మానేశారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ వంటి కార్పొరేషన్ల కింద నిరుద్యోగ యువత బ్యాంకు రుణాల కోసం కళ్ళు కాయలు కాచేలా ఎదురు చూస్తున్నారు. కానీ బ్యాంకు అధికారుల సహాయ నిరాకరణ వెక్కిరిస్తోంది. ఫలితంగా ప్రభుత్వం పలు రంగాలపై ఆశించిన ప్రగతి కనిపించడం లేదు. కడప జిల్లాలో 2025- 26 ఆర్థిక సంవత్సరానికి రూ.17,603 కోట్ల రుణాలు ఇవ్వాలని లక్ష్యాన్ని నిర్దేశించుకున్నా నేటికి 30 శాతం మాత్రమే రుణాలు ఇచ్చినట్లు తెలుస్తోంది. ఇందులో రైతులకు ఇచ్చే పంట రుణాలు కలుపుకుని. దీన్ని బట్టి చూస్తేనే అర్థమవుతుంది బ్యాంకు అధికారుల నడక.. నడత ఎలా ఉందో చెప్పవచ్చు.

కడప జిల్లాలో 2025-26 ఆర్థిక సంవత్సరానికి వ్యవసాయ రుణాలు, పారిశ్రామిక, స్వయం ఉపాధి రంగాలకు రుణాలుగా రూ.17,608 కోట్ల మేర రుణాలు ఇవ్వాలని లక్ష్యంగా నిర్ణయించుకున్నారు. ప్రత్యేక ప్రణాళిక రూపొందించి ఆయా బ్యాంకులు రుణాల మంజూరులో భాగస్వామ్యం తీసుకున్నాయి. అయితే ఆశించిన మేర అడుగులు ముందుకు పడటం లేదు. నిర్దేశించుకున్న లక్ష్యంలో ఇప్పటి వరకు రూ.5,870 కోట్ల మేర మాత్రమే రుణాలు మంజూరు చేసినట్లు తెలుస్తోంది. అంటే 30 శాతం రుణాలు అందజేసినట్లు సమాచారం. అదేవిధంగా వ్యవసాయ పంట రుణాల కింద రూ.12,820 కోట్లు రైతులకు ఇవ్వాలని ప్రణాళికలలో పేర్కొనప్పటికీ నేటికి కేవలం రూ.4,526 కోట్ల మేర రుణాలు మంజూరు చేసినట్లు తెలుస్తోంది. అంటే 35.30 శాతం పంట రుణాలు ఇచ్చినట్లు తెలుస్తోంది. ఇక 2025-26 ఆర్థిక సంవత్సరంలో బ్యాంకు లింకేజ్ రుణాల కింద మహిళలకు రూ.1016.49 కోట్ల రుణాలు ఇవ్వాలని లక్ష్యం కాగా.. ఆగస్టు చివరి నాటికి రూ.424.86 కోట్లు మంజూరు చేసినట్లు తెలుస్తోంది. అదేవిధంగా బీసీ, ఎస్సీ, ఎస్టీ వంటి కార్పొరేషన్ల కింద ప్రభుత్వం బ్యాంక్ లింకేజీతో సబ్సిడీ రుణాలను ఈ ఏడాది పెద్ద ఎత్తున మంజూరు చేసింది. గత ఐదేళ్ళు ఈ తరహా రుణాలు లేకపోవడంతో ప్రస్తుతం కూటమి ప్రభుత్వం ఈ రుణాలను తిరిగి పునరుద్దరించింది. దీంతో నిరుద్యోగ యువత నుంచి భారీ స్పందన లభించింది. స్వయం ఉపాధి రుణాల కోసం భారీగా దరఖాస్తు చేసుకున్నారు. అయితే క్షేత్రస్థాయిలో కొన్ని బ్యాంకులు రుణాల మంజూరుకు మొండికేస్తున్నాయి. సిబిల్ స్కోరు పేరుతో పెద్ద ఎత్తున దరఖాస్తులను బ్యాంకులు తిరస్కరించాయి. కానీ ప్రభుత్వ స్థాయిలో వస్తున్న ఒత్తిడి కారణంగా కేవలం కొంత మందికి మాత్రమే రుణాలు ఇస్తామని చెబుతూ బ్యాంకు అధికారులు చేతులు దులుపుకుంటున్నారు. జిల్లాలో బీసీ కార్పొరేషన్ నుంచి 1550 మందికి స్వయం ఉపాధి రుణాలు మంజూరు చేయాలని ప్రభుత్వం నిర్ణయించి దరఖాస్తులు ఆహ్వానించగా ఏకంగా 21,560 దరఖాస్తులు అందాయి. వీటిలో పరిశీలన, అభ్యర్థుల ఇంటర్వ్యూల తరువాత 2026 దరఖాస్తులను అధికారులు బ్యాంకులకు సిఫార్సు చేశారు. అయితే బ్యాంకు అధికారులు కేవలం 977 మాత్రమే ఆమోదించారు. అదేవిధంగా 32 జనరిక్ మెడికల్ షాపులకు 70 దరఖాస్తులు అందాయి. వాటిలో అధికారులు కేవలం 13 దరఖాస్తులు మాత్రమే బ్యాంకులకు సిఫార్సు చేయగా అందులో కేవలం 3 దరఖాస్తులను మాత్రమే బ్యాంకులు ఆమోదించినట్లు తెలుస్తోంది. ఇక ఈడబ్ల్యూఎస్ కార్పొరేషన్ కింద 240 మంది ఉపాధి రుణాలు ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించింది. అయితే 3వేల దరఖాస్తులు అందడంతో వాటిని పూర్తి స్థాయిలో క్షుణంగా పరిశీలించి 175 దరఖాస్తులు బ్యాంకులకు పంపారు. అయితే బ్యాంకులు అందులో కేవలం 62 దరఖాస్తులకు మాత్రమే ఆమోదం తెలిపారు. చంద్రన్న స్వయం ఉపాధి పథకం(కాపు కార్పోరేషన్) కింద 379 మందికి రుణాలు ఇవ్వాలని ప్రభుత్వం భావించి దరఖాస్తులు ఆహ్వానించింది. అయితే 2832 మంది దరఖాస్తు చేసుకున్నారు. వాటిని పరిశీలించిన అధికారులు 369 మందికి రుణాలు ఇవ్వాలని బ్యాంకులకు సిఫార్సు చేశారు. కానీ అందులో 173 దరఖాస్తులను మాత్రమే బ్యాంకులు ఆమోదించాయి. ఇలా మొత్తం 2,589 మందికి రుణాలు ఇవ్వాలని జిల్లా అధికారులు సిఫార్సు చేస్తే అందులో కేవలం 1218 దరఖాస్తులను మాత్రమే బ్యాంకర్లు ఆమోదించినట్లు అధికారిక లెక్కలను బట్టే తెలుస్తోంది. వీటిని బట్టి చూస్తే బ్యాంకర్లు స్వయం ఉపాధి కింద రుణాలు ఇచ్చేందుకు విముఖత చూపుతున్నారని చెప్పవచ్చు. ఆర్థిక సంవత్సరం ప్రారంభమై ఆరునెలలు గడుస్తున్నా కేవలం 30 శాతం మేర మాత్రమే రుణ లక్ష్యాన్ని బ్యాంకర్లు సాధించగలిగారు.

వాస్తవానికి ఖరీఫ్ సీజన్‌లో పంటల సాగుకు పెట్టుబడిగా వ్యవసాయ పంట రుణాలు విరివిగా ఇవ్వాలని బ్యాంకులకు ప్రభుత్వం స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది. ఆ తరువాత వ్యవసాయ అనుబంధ రంగాలు అయిన ఉద్యానవన, పట్టు పరిశ్రమ, పశు సంవర్ధక, పారిశ్రామిక, స్వయం ఉపాధి రంగాలకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించింది. అదేవిధంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్వయం ఉపాధి కల్పన కు అమలు చేస్తున్న పథకాల నిమిత్తం అందిన దరఖాస్తులను బ్యాంకర్స్ సకాలంలో పరిశీలించి అర్హులందరికీ రుణాలు మంజూరయ్యేలా చొరవ చూపాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి పలు సందర్భాల్లో బ్యాంకర్లకు సూచించడం జరిగింది. కానీ కొన్ని బ్యాంకుల అధికారులు మాత్రం నిర్లక్ష్యం వీడటం లేదు. రుణాల మంజూరులో నత్తతో పోటీ పడుతున్నారు. నానా కొర్రీలు చూపుతు నిరుద్యోగులతో ఆటలాడుతున్నారు. బ్యాంకుల చుట్టూ తిప్పుకుంటున్నారు. తీవ్ర జాప్యం చేస్తున్నారు. ఫలితంగా ప్రభుత్వ లక్ష్యాలు నెరవేరడటం లేదు. ఇప్పటికైనా బ్యాంకర్లు స్పందించాల్సి ఉంది. వ్యవసాయ, పారిశ్రామిక, స్వయం ఉపాధి రంగాలకు ఇచ్చే రుణాలపై ప్రత్యేక దృష్టి పెట్టి సకాలంలో రుణం మజూరు చేస్తే ఉన్నత ఫలితాలు సాధించవచ్చు.

# సరస్వతి ఒడినుండి...సాగు బడిలోకి..!

లాభాలు రాని తరుణంలో మిరప మొక్కజొన్న కాకర వరి పంటలు సాగు చేసి అధిక దిగుబడులు సాధించేందుకు సాఫ్ట్ వేర్ సీఈవో ఆధునిక పద్ధతులను అవలంబిస్తున్నాడు రాజుపాళెం మండలం జిల్లా సరిహ ద్దులోని కొట్టాల గ్రామానికి చెందిన యువ సాఫ్ట్‌వేర్ సీఈఓ గొంగటి శ్రీనివాసరెడ్డి వ్యవసాయంపై ఆసక్తితో సొంత ఊరిలో పంటల సాగుకు ఉపక్రమించారు వ్యవసాయ కుటుంబం నుంచి వచ్చిన శ్రీనివాసరెడ్డి బెంగళూరులో మేధా క్లౌడ్ సాఫ్ట్ వేర్ సంస్థను నెలకొల్పి పలువురికి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తూ సిఈఓగా పనిచేస్తున్నారు. అమెరికాలో ఒక బ్రాంచ్‌ని ఏర్పాటు చేసి ముంబై బెంగళూరు చెన్నై ప్రాంతాల్లో పర్యటిస్తూ వీలు దొరికినప్పుడల్లా ఇక్కడికి వస్తూ తమ సొంత పొలాల్లో పంట సాగులో బిజీ అవుతున్నారు.పొలంలోనే ఒక కంటైనర్ ఏర్పాటు చేసి అక్కడే సాఫ్ట్ వేర్ సీఈఓగా చేయవలసిన పనులు కూడా అక్కడే చేస్తూ పొలాలను పర్యవేక్షిస్తున్నారు 25 ఏళ్ళు సాఫ్ట్ వేర్ రంగంలో ఉంటూ ఆ తర్వాత ఏడేళ్ల నుంచి బెంగళూరులో సిఓగా పనిచేస్తున్నారు కృత్రిమ మేధా (ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్) వ్యవసాయ అధికారులు శాస్త్రవేత్తలు సూచనలు సలహాలు కుటుంబంలోని పెద్ద వాళ్ల సలహాలతో పంట సాగులో మరిన్ని మెలకువలతో ముందుకు వెళ్తున్నారు. బిఎస్ఎస్-604 కళాస్ కృష్ణ కంపెనీకి చెందిన మిరప విత్తనాలతో ఆరు ఎకరాలు మిరప పంట సాగు చేస్తున్నారు అందులో పంటపై దోమల నివారణకు ఎకరాకు 35 చొప్పున జిగురట్టలు ఏర్పాటు చేశారు ప్రస్తుతం మిరప సాగులో 500 క్వింటాళ్ల పచ్చి మిరప దిగుబడులు సాధించారు ఈ పొలం వద్ద నుంచె పచ్చి మిరపనువివిధ ప్రాంతాలకు తరలిస్తున్నట్లు శ్రీనివాస రెడ్డి తెలిపారు గతంలో కేజీ పచ్చిమిరప రూ45 ఉండగా ప్రస్తుతం 34 కు అందజేస్తున్నామన్నారు మిగితా ఇరవైఆరు ఎకరాల్లో మొక్కజొన్న, స్వీట్ కార్న్ పంటలతోపాటు కాకర, కంది, వరి నిమ్మతోట సాగులో నిమగ్నమ య్యారు. ఆ పంటలను దగ్గ రుండి పర్యవేక్షిస్తూ సకాలంలో మందుల పిచికారి ఎరువుల వాడకం సాగునీరు అందించ డంలో ఆధునిక పద్ధతులను పాటిస్తున్నారుసిఈ ఓ శ్రీనివా సరెడ్డి కుటుంబ నేపథ్యం పూర్వ పెద్దలు నుంచి వ్యవసాయం పైన ఆధారపడి ఉన్నారు ఆయన తండ్రి



గొంగటి రామలక్ష్మి రెడ్డి కి ఇద్దరు అన్నదమ్ము లు ఇప్పటికీ వారి ఉమ్మడి కుటుంబంలోనే ఉంటున్నారు వారి కుమారులు కుమార్తెలు సాఫ్ట్ వేరులో ఉద్యోగాలు తహశీల్దార్, జనరల్ మేనే జర్‌గా పని చేస్తున్నారు మండల వ్యవసాయ అధికారి శివరామకృష్ణారెడ్డి ఆ యువ సీఈఓ సాగుచేసిన పంటలను పరిశీలించి సూచనలు సలహాలు ఇచ్చారు. ఆయనతోపాటు గ్రామంలో వ్యవసాయం చేస్తున్న యువ రైతుల సలహాలు తోటి రైతుజగన్ మోహన్ రెడ్డి తో పంట సాగులపై చర్చిస్తూ పలువురుతో ప్రశంసలు అందుకుంటున్నాడు టంగుటూరు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్ పర్సన్ ఖాదర్ బాషా యువ సీఓను న ఆదర్శంగా తీసుకొని మరి కొంతమంది యువ సాఫ్ట్ వేర్లువ్యవసాయంపై మక్కువ చూపాలని శ్రీనివాస రెడ్డిని అభినందించారు మన దేశానికి పట్టణాలకు ఇతర ప్రాంతాలకు వ్యవసాయ ఉత్పత్తులను అందించేందుకు ఇలాంటి యువ సిఇఓ, సాఫ్ట్‌వేర్‌లు ముందుకు వచ్చి ఆదర్శంగా నిలుస్తున్నారన్నారు.

## జాతీయ సమావేశాలను జయప్రదం చేయండి

**కడప ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** కడప నగరంలో వ్యవసాయ కార్మిక సంఘం ఆలిండియా జనరల్ కౌన్సిల్ సమావేశాలు 8,9,10న జరుగు వాటని జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు మనోహర్, శ్రీనివాసులురెడ్డి, జిల్లా కోశాధికారి బి లక్ష్మీదేవిలు ఓ సంయుక్త ప్రకటనలో తెలిపారు. ముఖ్యంగా మూడు రోజులు పాటు కడపలో జరగడం సంతోషకరమని తెలిపారు. వ్యవసాయ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యల పైన చర్చించడం కడప నగరం వేదిక కావడం సంతోషకరమన్నారు . ఈ తరుణంలో 8వ తేదీ జరుగు కడప నగరంలోని డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ సర్కిల్ నుంచి ఉదయం 10 గంటలకు ర్యాలీ జరుగుతుంది. అనంతరం పాత బస్టాండ్ వద్ద బహిరంగ సభ జరుగుతుంది . కనుక జిల్లాలో ఉన్న అన్ని రంగాల కార్మిక వర్గం ఈ ర్యాలీలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

## నిరూపయోగంగా పశువుల నీటి తొట్టి

### అధికారులు పట్టించుకోవడం లేదని ప్రజల ఆవేదన




**చింతకొమ్మదిన్నె, మేజర్‌న్యూస్ :** కడప జిల్లా, చింతకొమ్మదిన్నె మండల కేంద్రంలో ఉన్న ప్రభుత్వ కార్యాలయం యం.పి.డి.ఓ. ఆఫీస్ ఎదురుగా ఉపాధి హామీ పథకం కింద దాదాపు రూ. 41,000 వ్యయంతో నిర్మించిన పశువుల నీటి తొట్టి నిరుపయోగంగా మిగిలిపోయింది. నిర్మాణం పూర్తయ్యి నెలలైనా, ఇప్పటికీ ఆ తొట్టిలో నీరు పోయడం జరగలేదు. తొట్టి ఏర్పాటు చేసినప్పటి నుండి అది ఉపయోగంలో లేకుండా పోయింది. పథకం ఉద్దేశం ప్రకారం పశువులకు నీటి సౌకర్యం కల్పించాలి కానీ, నీరు లేకపోవడంతో స్థానిక పశువుల కాపర్లు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. మొదటి నుండి కనీస ప్రణాళిక లేకుండా పనులు చేయడంతో తొట్టిలో ఇప్పటికే పగుళ్లు రావడం ప్రారంభమయ్యింది. కేవలం ఉపాధి కల్పిస్తే సరిపోతుంది అనే విధంగా ఈ పని చేశారు అనే మాటలు అక్కడ ప్రజలు చర్చించుకోవడం జరుగుతుంది. కేవలం పనులకు బిల్లులు వసూలు చేసేందుకు మాత్రమే ఇవి చేశారన్న అనుమానం కలుగుతోంది. ఇలాంటి తార్కికతలేని పనులు మానుకొని, స్థానిక అవసరాలను దృష్టిలో పెట్టుకొని ప్రణాళికా దశ నుండే తగిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. నీటి సౌకర్యం లేకపోతే ఈ నిర్మాణం విలువ లేనిదే. అధికారులు స్పందించి వెంటనే చర్యలు తీసుకోవాలని, పశువులకు నీటి సౌకర్యం అందేలా చూడాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

## ప్రవక్త జీవితం ఆదర్శనీయం

### ఇమామ్ సయ్యద్ ఇమామ్ బాషా





కమలాపుర, మేజర్‌న్యూస్: మహా ప్రవక్త మహమ్మద్ (సొఅవస) జీవితం సమస్త మానవాళికి ఆదర్శనీయమని మదీనా మస్జీద్ ఇమామ్ హజరత్ సయ్యద్ ఇమామ్ బాషా తెలిపారు. మీలాడు ఉన్ నబీ మాసం సందర్భంగా ఆదివారం చిన్న చెప్పలి లోని మదీనా మస్జీద్ కమిటీ ఆధ్యర్యంలో సీరతున్నబీ పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహా ప్రవక్త బోధనలు సర్వ మానవాలికి ఆచరనీయమని..వాటిని ఆచరిస్తే సమాజంలో శాంతి సౌభాగ్యలు విలసిల్లుతాయని పేర్కొన్నారు. ఈ పోటీలకు విశేష స్పందన లభించిందని.. సుమారు 120మంది పోటీల్లో పాల్గొనడం సం తోషదాయకమన్నారు. విజేతలకు ఈ నెల 10 వ తేదీ బుధవారం బహుమతులు ప్రదానం చేయనున్నట్లు వెల్లడించారు. అంతకుముందు కమిటీ సభ్యులు పోస్టర్లు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పొడదుర్తి మహబూబ్ బాషా,కె. సత్తా ర్, షరీఫ్, గఫార్, డి. సత్తార్,అబ్దుల్ రసూల్, నాయబ్‌లు పాల్గొన్నారు.

## ఎనిమిదేళ్ల జీఎస్టీ వసూళ్లు రూ. 100 లక్షల కోట్లు

### కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పఠాన్ మహమ్మద్ అలీఖాన్ ధ్వజం



**కడప ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్ :** భారతదేశ ఆర్థిక వ్యవస్థను అతలాకుతలం చేసిన వస్తు సేవల పన్ను (జీఎస్టీ) ద్వారా ఎన్డీఏ ప్రభుత్వం ఎనిమిదేళ్ల కాలంలో సుమారు రూ. 100 లక్షల కోట్ల రూపాయలు వసూలు చేసిందని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పఠాన్ మహమ్మద్ అలీ ఖాన్ ధ్వజమెత్తారు. కడపలోని తన కార్యాలయంలో ఆదివారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. జలగ లాగా ప్రజల రక్తం పీల్చిన తరహాలో 8 ఏళ్ల కాలం పాటు అక్రమంగా జీఎస్టీ పన్నుల పేరుతో ప్రజలను తీవ్రంగా హింసించిన ఘనత ప్రధాని నరేంద్ర మోడీకి దక్కుతుందన్నారు. సుమారు 30 నుండి 35 శాతం వరకు జీఎస్టీ పన్నులు వసూలు చేసిన ఎన్డీఏ ప్రభుత్వం, ప్రస్తుతం ప్రజలకు మేలు చేస్తున్నట్లు చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. ఇప్పటికీ చాలా వస్తువులపై జీఎస్టీ అమాంతంగా పెంచి వేశారని ఆరోపించారు. తద్వారా ప్రజల పై మరింత భారం వేస్తున్నారని ఆరోపించారు. ఈనెల 22వ తేదీ నుండి జీఎస్టీ పన్నులను కొన్ని వస్తువుల కు మినహాయిస్తున్నట్లు ప్రకటించినప్పటికీ, వాటిని జీఎస్టీ మండలి ఇంకా ఆమోదించాల్సి ఉందన్నారు. అయితే ప్రజల ముక్కు పిండి వసూలు చేసిన 100 లక్షల కోట్ల రూపాయల నిధులను ఏమి చేశారు ఇప్పటివరకు ఎన్డీఏ ప్రభుత్వం ప్రజలకు తెలియజేయలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. జీఎస్టీ మండలిని ఏర్పాటు చేసి హిస్టారీతిన అక్రమవసులకు పాల్పడ్డారని బుయ్యబట్టారు. ప్రధాని మోడీ ప్రభుత్వం గణాంకాలు వెల్లడించడం లేదని విమర్శించారు. కొన్ని వస్తువులపై జీఎస్టీ పన్నును తగ్గించినట్లు ప్రకటించి ఆ భారాన్ని ఇతర వస్తువులపై విధించిన వాస్తవం ప్రజలు గ్రహించారన్నారు. లోక్సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ గతంలో జీఎస్టీ పన్ను స్లాబులపై హెచ్చరించినప్పటికీ ఎన్డీఏ ప్రభుత్వం పెడచెవిన పెట్టిందన్నారు. నాల్ ఐదు స్లాబులను రెండు స్లాబుల వరకు చేసినట్లు భారతీయ జనతా పార్టీ ప్రభుత్వం, ఆ పార్టీ నేతలు గొప్పగా చెప్పుకోవడం హాస్యాస్పదమన్నారు.

## హిమవర్షిణి ఫౌండేషన్ ఆధ్వర్యంలో అన్నదానం




**కడప టౌన్, మేజర్‌న్యూస్:** కడప నగరంలోని రవీంద్ర నగర్ వాస్తవ్యులు కీ.శే. మరియాల పద్మ వర్ధంతి సందర్భంగా ఆమె భర్త మరియాల వెంకట రంగయ్య కుమార్తెలు సుప్రజ, అమూల్య,,లక్షుమ్మ వారి కుటుంబ సభ్యులు,హిమవర్షిణి ఫౌండేషన్ ఆధ్వర్యంలో అన్నదానం నిర్వహించారు. స్థానిక ప్రేమాలయ నిరాశ్రయుల నివాస వసతి గృహం నందు ఈ అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. అన్నదానం చేసిన వారిని వృద్ధులు,అనాధలు ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ కానిస్టేబుల్ గుండ్లకొండ రవి, పురుషోత్తం,రెడ్డి లక్ష్మణ్, రిటైర్డ్ ఎంపీడీవో రవికుమార్ రెడ్డి, వెంకట సురేష్ బాబు, టైలర్ రవి, గుండ్లకొండ ప్రసన్నకుమార్,సుధీర్ ఆశ్రమ నిర్వాహకులు శ్రీనివాసులు రెడ్డి పాల్గొన్నారు.

## రాయలసీమ అభివృద్ధి మండలి ఏర్పాటు చేయాలి

### పీసిసి డెలిగేట్ వేలూరు



**పులివెందుల, మేజర్‌న్యూస్ :** ఆంధ్ర ప్రదేశ్ లోని రాయలసీమను కూడా అభివృద్ధి చేయాలంటే రాష్ట్ర ప్రభుత్వం రాయలసీమ అభివృద్ధి మండలి ఏర్పాటు చేయాలని పిసిసి డెలిగేట్ వేలూరు శ్రీనివాసన్ రెడ్డి పేర్కొన్నారు. గతంలో రాయలసీమకు పక్కనే ఉన్న కర్ణాటక రాష్ట్రంలోనీ బళ్ళారి. రాయచూరు, బీదర్, కలుబుర్గి, యాదగిరి,విజయనగర జిల్లాల అభివృద్ధి కోసం వెనుకబడిన జిల్లాలుగా గుర్తించి ఇతర ప్రాంతాలతో సమానంగా ఉండాలనే ఉద్దేశంతో రాజ్యాంగంలోని ఆర్టికల్ 371(జె) ను 2012లో అప్పటి ప్రధాని మన్మోహన్ సింగ్ నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం 118వ రాజ్యాంగ సవరణ చేసి అభివృద్ధి మండలి ఏర్పాటు చేసిందన్నారు. ప్రతి సంవత్సరం ఆ ప్రాంత అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం 3000 కోట్ల రూపాయలు విడుదల చేస్తున్నది. అలాగే పక్కనే ఉన్న రాయలసీమ కూడా వెనుక బడిన ప్రాంతమే కనుక రాజ్యాంగ సవరణ చేసి అభివృద్ధి మండలి ఏర్పాటు చేయాలన్నారు. ఇతర ప్రాంతాలతో సమానంగా అభివృద్ధి చెందే విధంగా తగిన నిధులు విడుదల చేయాలనీ,దీనిపై చంద్ర బాబు నాయుడు ప్రభుత్వం అసెంబ్లీ చర్చించి బిల్లు పాస్ చేసి కేంద్ర ప్రభుత్వానికి సిఫారసు చేయాలన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాయలసీమ వాసి గా చొరవ తీసుకొని కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడాలని కోరుతున్నాం. రాయలసీమ ప్రాంతానికి చెందిన పార్లమెంటు సభ్యులు లోకసభలో మాట్లాడాలి కేంద్రం తగు చొరవ తీసుకునే విధంగా పార్లమెంటు సభ్యులు పోరాడాలి అని కోరుతున్నామన్నారు.

## ఉల్లి ధర ప్రభుత్వం రూ.2500 ప్రకటించాలి

### కడప, కర్నూలు జిల్లాలో ఉల్లి రైతుల ఆవేదన



**దువ్వూరు, మేజర్‌న్యూస్ :** కడప కర్నూలు ఉమ్మడి జిల్లాలలో పెద్ద బళ్ళారి పెద్ద బళ్లారి ఉల్లి రైతులు ఆవేదన చెందుతున్నారు. గత నాలుగు నెలల నుంచి పెద్ద బళ్ళారి ఉల్లి పంటను సాగు చేశారు. ఆ పంటకు ఒక ఎక రాకు సుమారు 70 నుంచి 80 వేల వరకు ఖర్చులు అవుతున్నాయని రైతులు చెబుతున్నారు. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం మార్కెట్ ద్వారా 1200 రూపాయలతో ఉల్లి పంటను కొనుగోలు చేస్తామని అధికారులు తెలియజేశారు. ఎకరాకు 30 నుంచి 40 కింటాలు దిగుబడి వస్తున్నందున, 1200 రూపాయలు ఏమాత్రం సరిపోవని 2500 నుంచి 3000 వరకు ప్రభుత్వం కొనుగోలు చేయాలని రైతులు తెలియజేస్తున్నారు. జిల్లా ఉన్నతాధికారులు, ప్రజా ప్రతినిధులు రైతులను దృష్టిలో ఉంచుకొని ఉల్లి పంటకు గిట్టుబాటు ధర పెంచాలని రైతులు పేర్కొంటున్నారు. దువ్వూరు మండలంలో సుమారు 2000 ఎకరాలు పెద్ద బళ్ళారి ఉల్లి పంటను సాగు చేశారని, ప్రస్తుతం నూర్పిల్లు కొనసాగుతున్నాయని, ప్రభుత్వం రైతులను దృష్టిలో ఉంచుకొని గిట్టుబాటు ధరను 1200 నుంచి 3000 రూపాయల వరకు పెంచి రైతులను ఆదుకోవాలని కోరుతున్నారు

## కష్టాన్ని నమ్ముకొని పైకెదిగిన ఆచార్య కృష్ణారావు

### రాష్ట్రస్థాయి ఉత్తమ ఉపాధ్యాయునికి సత్కారం

**కడప టౌన్, మేజర్‌న్యూస్:** తన కష్టాన్ని నమ్ముకొని,నిరంతరం శ్రమించి విశ్వవిద్యాలయ ఆచార్య స్థాయి నందుకొన్న కే.ఎస్.వి కృష్ణారావు అభినందనీయుడని యోగి వేమన విశ్వవిద్యాలయం పాలకమండలి సభ్యులు ఆచార్య మూల మల్లికార్జున రెడ్డి అన్నారు. ఉపాధ్యాయ దినోత్సవ సందర్భంగా ఉత్తమ ఉపాధ్యాయునిగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, విద్యాశాఖ మంత్రినారా లోకేష్‌ల చేతుల మీదుగా పురస్కారం అందుకున్న సందర్భంగా వైయస్సార్ కడప జిల్లా రచయితల సంఘం ఆధ్వర్యంలో ఆదివారం వేమన నగర్ రచయితల సంఘం కార్యాలయంలో కృష్ణారావును ఘనంగా సత్కరించారు. మూల మల్లికార్జున రెడ్డి మాట్లాడుతూ మైలవరం మండలం కలుట్ల గ్రామం లో సుబ్బరాయుడు, విజయలక్ష్మి దేవి దంపతులకు పేద కుటుంబంలో పుట్టిన కృష్ణారావు అంచెలంచెలుగా ఎదిగి శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయంలో 2005లో 'శరీరంలో ఔషధ రవాణా వాహనాలు' అనే అంశంపై పరిశోధన చేసి డాక్టరేట్ అందుకున్నారన్నారు. 2008లో యోగి వేమన విశ్వవిద్యాలయం రసాయనిక శాస్త్ర విభాగంలో సహాయ ఆచార్యులుగా నియమితులయ్యారని, విశ్వవిద్యాలయంలో తన బోధన, పరిశోధనలతో పాటు ఎన్నో అదనపు బాధ్యతలు విజయవంతంగా నిర్వహిస్తున్నారని, ప్రస్తుతం ఆయన పరీక్షల నియంత్రణాధికారిగా ఉన్నారని తెలిపారు. విశ్వవిద్యాలయంలో ఉన్న అధ్యాపక సంఘానికి అధ్యక్షులుగా, కార్యదర్శిగా, కోశాధికారిగా సేవలందించారని, క్యాన్సర్ నిర్మూలన నిమిత్తం నానో బయో మెటీరియల్ తయారీ పైన ప్రాజెక్టు వర్క్ చేస్తు న్నారని. ఇలా బహుముఖ ప్రజ్ఞను కనబరుస్తున్న కృష్ణారావు ఉత్తమ ఉపాధ్యాయునిగా ఎన్నికవ్వడం హర్షనీయమన్నారు. రచయితల సంఘం కోశాధికారి డాక్టర్ కొప్పోలు రెడ్డి శేఖర్ రెడ్డి ప్రసంగిస్తూ ఇప్పటికే 9 మంది విద్యార్థులు ఆయన దగ్గర పరిశోధన చేసి పీహెచ్డీలు తీసుకున్నారని, ప్రస్తుతం ఎనిమిది మంది పరిశోధక విద్యార్థులకు ఆయన మార్గదర్శిగా ఉన్నారన్నారు. సత్కార గ్రహీత కృష్ణారావు మాట్లాడుతూ రాష్ట్రస్థాయి ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారమం దుకోవడం ఒక మరపురాని సంఘటనగా గుర్తుంచుకుంటానని, యోగి వేమన విశ్వవిద్యాలయం అభివృద్ధికి నిరంతరం శ్రమిస్తానని తెలిపారు. ఈ కార్యక్ర మంలో రచయితల సంఘం కార్యవర్గం సభ్యులు డా.వెల్లాల వెంకటేశ్వరాచారి, ఉపాధ్యాయులు సుగూరు విశ్వనాథం, వల్లెపు నాగరాజు, తప్పెట కొండారెడ్డి, మల్లెబోయిన వెంకటేశ్వర్లు, సుబ్బిరెడ్డి పాల్గొన్నారు.



## అన్నదాత కోసం "పోరుబాట"ను జయప్రదం చేయండి : వైసీపీ నాయకులు



చెన్నూరు మేజర్‌న్యూస్: వైసీపీ పార్టీ పిలుపు మేరకు రాష్ట్ర వ్యాప్తంగా 9న నిర్వహిస్తున్న కార్యక్రమంలో భాగంగా కమలాపురం నియోజకవర్గ ఇంచార్జి పోచంరెడ్డి నరేన్ రామాంజులరెడ్డి ఆధ్వర్యంలో అన్నదాతల కోసం జరగబోయే పోరుబాట కార్యక్రమానికి చెన్నూరు మండలం వ్యాప్తంగా ఉన్న రైతులు పెద్ద ఎత్తున తరలి వచ్చి కార్యక్రమాన్ని జయప్రదం చేయాలనీ మండల కన్వీనర్ జి.ఎన్ భాస్కర్ రెడ్డి,ఎంపీపీ చీర్ల సురేష్ బాబు అన్నారు. ఆదివారం వారు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రైతుల సంక్షేమ లక్ష్యంగా వైసీపీ ప్రభుత్వం పనిచేసిందన్నారు. కూటమిలో యూరియా లేక రైతులు నానా అవస్థ లు పడుతున్నారని చిన్న సన్నకారు రైతులకు యూరియా దొరకలేదన్నారు.రైతుల సమస్యల పై వైసీపీ ప్రభుత్వం పోరుబాట కార్యక్రమం చేపట్టిందని మండల రైతులందరు కార్యక్రమానికి హాజరై విజయవంతం చేయాలనీ పిలుపుని చ్చారు.ఈ సమావేశంలో జిల్లా ఆర్గనైజషన్ సెక్రటరీ యరసాని నిరంజన్ రెడ్డి, కొండపేట సర్పంచ్ తుంగ చంద్ర యాదవ్,సీనియర్ నాయకులు శ్రీనివాసులరెడ్డి, సీనియర్ నాయకులు టి.ఎన్ చంద్ర రెడ్డి,వాణిజ్య విభాగం అధ్యక్షుడు పాలగిరి ఉమా మహేశ్వర్ రెడ్డి,మార్కెట్ యార్డ్ మాజీ డైరెక్టర్ చిన్న బాబు,రైతు సంగం ఉపాధ్యక్షుడు యరసాని శేఖర్ రెడ్డి,ఎంపీటీసీ చంద్ర,యువజన విభాగ ఉపాధ్యక్షుడు కార్తీక్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాస్థాయి జూనియర్ అథ్లెటిక్స్ పోటీలు విజయవంతం



ప్రొద్దుటూరు మేజర్‌న్యూస్: భాష అథ్లెటిక్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆదివారం స్థానిక అనిబిసెంట్ మున్సిపల్ హైస్కూల్ క్రీడా ప్రాంగణంలో అండర్ 18,20 స్త్రీ పురుషులకు జిల్లా స్థాయి జూనియర్ అథ్లెటిక్స్ లో పోటీలు నిర్వహించబడ్డాయి. ఇందులో జిల్లా నలుమూలల నుండి 120 మంది క్రీడాకారులు పాల్గొన్నారు వీరికి 100 మీ, 200 మీ, 400 మీ, 800 మీ, లాంగ్ జంప్, జావెలిన్ త్రో ,షాట్ పుట్ మరియు హై జంప్, ఈవెంట్స్ లో పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో గెలుపొందిన వారికి ప్రశంస పత్రములు అందించబడ్డాయి. ఈ క్రీడలలో రాష్ట్ర స్థాయి క్రీడలకు 20 మంది క్రీడాకారులు ఎంపికయ్యారు. వీరు సెప్టెంబర్ నెల 26,27,28వ తేదీలలో ఏలూరులో జరగబోయే ఏపీ స్టేట్ జూనియర్ అథ్లెటిక్స్ ఛాంపియన్షిప్ లో జిల్లా తరుపు ప్రాతినిధ్యం వహిస్తారు. ఈ క్రీడల నిర్వహణలో వ్యాయామ సంచాలకులు శివారెడ్డి, రాఘవ, నాగేశ్వరరావు, ఖాదర్ రెడ్డి, దిలీప్, హసీనా, లక్ష్మి, అద్భుత కుమార్, గిరి, సీనియర్ క్రీడాకారులు రబ్బాని, రఫీ సహకరించారని, వారందరికీ నిర్వాహకులు వై అహమద్ భాష ,కార్యదర్శి భాషా అథ్లెటిక్స్ ఫౌండేషన్ మరియు జిల్లా అథ్లెటిక్స్ సంఘం ధన్యవాదాలు తెలిపారు.

## విద్యుత్ బకాయిలు వెంటనే చెల్లించండి

### సబ్ - డివిజనల్ ఇంజనీర్ శ్రీకాంత్



మైదుకూరు మేజర్‌న్యూస్ : మైదుకూరు విద్యుత్తు సబ్ - డివిజన్ పరిధిలోని మైదుకూరు,ఖాజీపేట, దువ్వూరు , చాపాడు %d% వనిపెంట విద్యుత్ సెక్షన్ లలోని వినియోగదారులకు గత నెల మొదటి వారంలో ఇచ్చిన విద్యుత్ బిల్లులు అపరాధ రుసుముతో కలిపి చెల్లించటానికి గడువు మంగళవారం తో ముగిసిపోయిందని.విద్యుత్ బిల్లులు చెల్లించని సర్వీసుల వినియోగదారులకు ఇక ఎటువంటి సమాచారం, ముందుగా తెలుపటం అనేది లేకుండా రేపు ఉదయం నుండి అన్ని సెక్షన్ లలో సిబ్బంది ఇదే నిబంధనతో విధులకు హాజరై విద్యుత్ కనెక్షన్ లు తొలగించడం జరుగు తుందన్నారు. కనుక ప్రజలు గమనించి ఏ మాత్రం ఆలస్యం , వాయిదా లేకుండా బకాయిలు చెల్లించాలని. యస్సీ, ఎస్టీ కాలనీలలో ఉన్న ప్రజలు తాము నిబంధనల ప్రకారము చెల్లించవలసిన బకాయిలు కూడా ఎవరికి వారు చెల్లించాలని. ఉచిత విద్యుత్ పరిధి దాటిన వారు పూర్తి బిల్లు బకాయిలతో సహా తప్పక చెల్లించాలని ఎలక్ట్రికల్ డి.ఈ. శ్రీకాంత్ తెలిపారు.

# యర్రబల్లి చెరువుకు కృష్ణా జలాలు మా దీర్ఘకాల కృషి ఫలితం

### గొల్లపల్లి తాండ వద్ద కృష్ణా జలాల పరిశీలన - ప్రతి ఎకరం పచ్చగా మారడం చూడడం మా ఆనందం

### తుంగభద్ర ప్రాజెక్ట్ హైలెవెల్ కెనాల్ చైర్మన్ మారెడ్డి జోగిరెడ్డి





పులివెందుల, మేజర్‌న్యూస్ : హెచ్ఎన్ఎస్ఎస్ మెయిన్ కెనాల్ నుండి యర్రబల్లి చెరువు వైపు ప్రవహిస్తున్న కృష్ణాజలాలను గొల్లపల్లి తండా వద్ద కూటమి నాయకులు, కార్యకర్తలు పరిశీలించారు, ఈ సందర్భంగా మారెడ్డి జోగిరెడ్డి మాట్లాడుతూ కృష్ణాజలాలు యర్రబల్లి చెరువుకు చేరడం మా దీర్ఘకాల కృషి ఫలితం. రైతుల కష్టాలు తగ్గి, పంటలకు నీటి కొరత ఉండదు. ప్రతి ఎకరం పచ్చగా మారడం చూడటం మా ఆనందం. అని పేర్కొన్నారు. అనంతరం వెంపల్లె మండల పరిశీలకుడుఅజ్జుగుట్టు రఘునాథరెడ్డి హెచ్ఎన్ఎస్ఎస్ మెయిన్ కెనాల్ నుండి నీరు వస్తూ ఉండడం రైతుల కలలను నిజం చేస్తోంది. ఈ నీరు వల్ల మండలంలో పంటలు సమృద్ధిగా పండుతాయి. కూటమి నాయకులు మాట్లాడుతూ. ప్రతి రైతు పొలానికి నీరు అందించడమే మా లక్ష్యం. యర్రబల్లి చెరువు నిండితే మొత్తం పరిసర ప్రాంతాల వ్యవసాయం అభివృద్ధి చెందుతుంది. భాగమవడం మా అదృష్టం. రైతుల సమస్యల కోసం పోరాడిన మా నాయకులకు ధన్యవాదాలు. తెలియజేసిన పులివెందుల రైతాంగం ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు పులివెందుల మండల టీడీపీ నాయకుడు పుష్పనాథ రెడ్డి.లింగాల మండల టీడీపీ ఇంచార్జ్ విశ్వనాథ రెడ్డి సింహాద్రిపురం మార్కెట్ యార్డ్ చైర్మన్ బండి రామసుర రెడ్డి పులివెందుల మార్కెట్ యార్డ్ చైర్మన్ గడ్డం అమర్ యాదవ్ తదితర కూటమి నాయకులు, పాల్గొన్నారు

# మెడికల్ కళాశాలలను ప్రైవేటీకరణ చేయడం దారుణం

### వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ దీన్ని పూర్తిగా ఖండిస్తుంది- మాజీ ఉప ముఖ్యమంత్రి అంజాద్ భాష




కడప క్రైమ్, మేజర్‌న్యూస్: ప్రభుత్వ మెడికల్ కళాశాల ను ప్రైవేటీకరణ చేయడం దుర్మార్గమని రాష్ట్ర మాజీ ఉప ముఖ్యమంత్రి అంజాద్ భాష పేర్కొన్నారు, ఆదివారం కడప నగరంలోని తన కార్యాలయంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పేద విద్యార్థుల కోసం అనేక మెడికల్ కళాశాలలు ఏర్పాటు చేసి వాటిలో రిజర్వేషన్ సీట్లు పెంచడం జరిగిందన్నారు, జనహితమే లక్ష్యంగా రాష్ట్రంలో ప్రతి పార్లమెంట్ నియోజకవర్గానికి ఒక మెడికల్ కళాశాల ఉండాలన్న దృష్టితో గత ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో సాహసోపేత నిర్ణయంతో ఒకేసారి 17 మెడికల్ కళాశాలలు ఏర్పాటుచేసిన పరిస్థితి ప్రజలందరికీ తెలిసిన విషయం అన్నారు, ఇందులో ఇప్పటికే 7 కళాశాలలకు ఎంసీఏ అనుమతులు లభించగా మిగిలిన 10 కళాశాలలో పులివెందుల తదితర కళాశాలలకు ఎంసీఏ అనుమతులు ఇస్తే కూటమి ప్రభుత్వం స్వయంగా వాటిని తోసిపుచ్చి ఆ సదవకాశాన్ని వినియోగించుకోకుండా వద్దు అని చెప్పి లేఖ రాసి ప్రైవేటుపరం చేయాలన్న నిర్ణయం తీసుకోవడం వెనుక ఆంతర్యం ఏమిటని ఆయన ప్రశ్నించారు, పేద ప్రజలకు ఆరోగ్యశ్రీ ద్వారా నాణ్యమైన వైద్యాన్ని ఉచితంగా అందించిన ఘనత మాజీ ముఖ్యమంత్రి జగన్ కి దక్కుతుందని ఆయన అన్నారు, ఎన్నికలకు ముందు రాష్ట్ర ప్రజలకు మాయమాటలు చెప్పి గద్దెనెక్కిన కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో వైద్య విద్య ను పూర్తిగా నీరుగార్చి ప్రజలను మోసం చేసిందని ఆయన మండిపడ్డారు, మళ్ళీ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ప్రైవేటీకరణ రద్దు చేస్తామని తెలిపారు, రాష్ట్ర ప్రజల అవసరాలకు ఉపయోగించుకోకుండా కూటమి ప్రభుత్వం వారి సమావేశాలకు బహిరంగ సభలకు వందల కోట్ల రూపాయలు దుర్వినియోగం చేస్తున్నారని పేర్కొన్నారు, ఆ డబ్బును ప్రభుత్వ ఆస్పత్రులకు కేటాయించి పేద ప్రజలకు అందించే ఉచిత వైద్యం లో నాణ్యత పెంచవచ్చని అన్నారు, ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు బసవరాజు, మల్లికార్జున కిరణ్, రెడ్డి ప్రసాద్, అజ్మతుల్లా, కో ఆప్షన్ సభ్యురాలు పత్తి రాజేశ్వరి, మాజీ కౌన్సిలర్ ఉమామహేశ్వరి, జిల్లా ఉపాధ్యక్షులు దాసరి శివప్రసాద్, జిల్లా విద్యార్థి విభాగము అధ్యక్షుడు గురు సాయి దత్త,నగర యువజన అధ్యక్షుడు గుంటి నాగేంద్ర, నగర విద్యార్థి విభాగ అధ్యక్షుడు శివారెడ్డి, నగర ప్రధాన కార్యదర్శి శంకరాపురం సింధు, మహిళా నగర ఉపాధ్యక్షురాలు మల్లేశ్వరి,నాయకులు రామకృష్ణ, పవన్, సలీం సాహెబ్, బన్ను, తదితరులు పాల్గొన్నారు,

# కేసీ కాలువ ఆయకట్టులో ముమ్మరంగా వరి నాట్లు

### పది రోజుల్లో పూర్తి



దువ్వూరు, మేజర్‌న్యూస్ : మండల పరిధిలోని కెసి కాలువ ఆయకట్టు పరిధిలో గ్రామాలలోరైతులు వ్యవసాయ పనుల్లో నిమగ్నమయ్యారు. అలాగే ఆయకట్టు ప్రాంతంలోని భూముల్లో వరి నాట్లు ముమ్మరంగా వేస్తున్నారు. గత ఏడాది కంటే ఈ ఏడాది కేసీ కాలువకు 20 రోజులు ముందుగా నీరు రావడంతో కేసీ ప్రాంతాల్లో వరి నారుమళ్ళు సాగు చేశారు. ప్రస్తుతం 10 రోజుల నుంచి వరి నాట్లు వేసేందుకు ముమ్మరంగా పనులు జరుగుతున్నాయి. మండలంలోని దు వ్వూరు, కానగూడూరు, ఇడమడక, జిల్లెల్ల, నేలటూరు, ఎర్రబల్లె, మాసనపల్లె, బుక్కాయ పల్లె, భీమునిపాడు, కొండపు శాస్త్రపల్లె, సంగటిమ్మాయపల్లి, తదితర గ్రామాల్లో ఎక్కువగా కేసీ కాలువ కింద ఆయకట్టు భూములు ఉన్నాయి. ఈ ప్రాంతంలో ఎక్కువగా రైతులు వరి సాగు చేస్తున్నారు. ప్రస్తుతం కొన్ని చోట్ల వరి నాట్లు పూర్తి కాగా మరి కొన్నిచోట్ల నాట్లు వేసేందుకు సిద్ధం అవుతున్నారు. కెసి ఆయకట్టు ప్రాంతంలో దువ్వూరు మండలంలో సుమారు 12వేల ఎకరాలు ఉంది. 12వేల ఎకరాల్లో పూర్తిగా వరి సాగు అవుతుంది. అలాగే బోరు బావుల కింద 2వేల ఎకరాలు, కుందూ నది ప్రాంతమైన పెద్ద జొన్నవరం, నెలటూరు, మాచనపల్లె గ్రామాల్లో 1500 ఎకరాల్లో వరి సాగు అవుతుంది. ఈ ఏడాది మండలంలో సుమారు 15 వేల ఎకరాల్లో వరి సాగు అయ్యే అవకాశాలు స్పష్టంగా ఉన్నాయి. ప్రస్తుతం ఆయకట్టు ప్రాంతంలో వరి నాట్లు జరుగుతుండగా 10 రో జుల్లో పూర్తి అవుతాయి అని రైతులు తెలుపుతున్నారు . వరి సాగు చేసే రైతులకు యూరియా, డిఏపి వంటి రసాయనిక ఎరువులు ఎం తో అవసరం ఉంది. అవి దొరకక పోవడంతో ఎక్కువ ధర చెల్లించి తెచ్చుకుంటున్నారు. ఈ రెండు రకాల ఎరువులను సరఫరా చేయడంలో ప్రభుత్వ సక్రమంగా చర్యలు తీసుకోకపోవడంతో రైతులు అధిక ధరలకు కొంటున్నారు. నాట్లు వేసిన తర్వాత కూడా ఈ రెండు రకాల ఎరువులు రైతులకు అవసరం ఉంటాయి. అప్పటికైనా అందుబాటులో ఉంచుతారో లేదో తెలియడం లేదు. యూరియా, డిఏపి వంటి ఈ రెండు రకాల ఎరువులను ఎక్కువగా రైతు సేవా కేంద్రాల ద్వారా సరఫరా చేస్తే వరి రైతులకు ఆసరాగా ఉంటుంది. ఆ దిశగా వ్యవసాయ అధికారులు చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు.

## ఈద్గా మైదానంలో 150 చెట్లు నాటిన ఎమ్మెల్యే వరదరాజులరెడ్డి, ముక్తియార్



**ప్రొద్దుటూరు,మేజర్‌న్యూస్ :** పట్టణంలోని భగత్ సింగ్ కాలనీలోని ఈద్గా మైదానంలో ఆదివారం అంజుమన్ అహలె ఇస్లాం కమిటీ అధ్యక్షులు విఎస్ ముక్తియార్ మరియు సభ్యులు కలిసి ఈద్గా మైదానంలో శాసనసభ్యులు వరదరాజుల రెడ్డి చేతుల మీదుగా మరియు సభ్యులు చేత 150 చెట్లను నాటారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వరదరాజు రెడ్డి మాట్లాడుతూ చెట్లను పెంచడం చాలా మంచి కార్యక్రమం చెట్లు కూడా పది అడుగులు మైన ఇంత పెద్ద చెట్లు నాటడం చాలా మంచిది చెట్లు నాటడమే కాకుండా చెట్లను పరిరక్షించి బ్రతికించడానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని వివరించారు. అలాగే చెట్లు పెంచడం వల్ల ఆక్సిజన్ మంచి గాలి మంచి వాతావరణం ఇవన్నీ ఉంటాయని, కావున చెట్లను ప్రతి ఇంటిలో చెట్లను పెంచాలి ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఆయన కోరారు. అలాగే అంజుమన్ అహలే ఇస్లాం కమిటీ అధ్యక్షులు విఎస్ ముక్తియార్ మాట్లాడుతూ చెట్లను జాగ్రత్తగా పెంచి పోషించే బాధ్యత ప్రతి ఒక్కరిది ఈద్గాలో 150 చెట్లను జాగ్రత్తగా పెంచి మంచి వాతావరణాన్ని కల్పించడం ప్రభుత్వం కూడా చెట్లను పెంచాలి అందువల్ల మంచి గాలి మనిషి ఆరోగ్యంగా ఉండాలంటే చెట్లను ప్రతి ఒక్కరు పెంచాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అంజుమన్ ఇస్లాం కమిటీ ప్రధాన కార్యదర్శి ఇలియాస్ ఉపాధ్యక్షులు మెహమూద్. మాజీ అధ్యక్షులు భాష. అంజుమన్ సభ్యులు ఖలీల్. నజీర్. మున్నా. ఖాదర్ భాష. షబ్బీర్. ఖాదర్ వలీ. స్వచ్ఛంద సంస్థలు. స్వర్ణకారులు.మార్కెట్ కమిటీ. మరియు పట్టణ ప్రజలు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే కు వినాయకుని ప్రసాదం అందజేత



**ప్రొద్దుటూరు,మేజర్‌న్యూస్ :** ఎమ్మెల్యే నంద్యాల వరద రాజుల రెడ్డి ఆరోగ్యంగా ఉండాలని కాచన శ్రీనివాసుల రెడ్డి (డీలర్) శ్రీరామ అపార్ట్మెంట్ వద్ద ఉన్న వినాయకుడి లడ్డు వేలం పాటలో 50,100 రూపాయలతో లడ్డు దక్కించుకొని ఆదివారం ఎమ్మెల్యే వరదరాజుల రెడ్డికి ప్రసాదాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ తలారి పుల్లయ్య, తలారి రమేష్, కెసి కెనాల్ ప్రాజెక్ట్ కమిటీ వైస్ చైర్మన్ ద్వార్శల గురివి రెడ్డి, సన్నాల కొండారెడ్డి, జనసేన సుంకర మురళి, శ్రీనివాసులు రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అన్నదాత పోరు వాల్ పోస్టర్ ఆవిష్కరణ

**మైదుకూరు మేజర్‌న్యూస్ :** వైయస్సార్సీపి అధినేత వైయస్ జగన్మోహన్ రెడ్డి పిలుపు మేరకు మైదుకూరు పట్టణం కడప రోడ్డులో గల వైస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయలో ఆదివారం మాజీ ఎమ్మెల్యే, రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ చైర్మన్ శెట్టిపల్లె రఘురామిరెడ్డి ఆధ్వర్యంలో అన్నదాత పోరు గోడ పత్రికను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సెప్టెంబర్ 9న ఉదయం 9గంటల 30నిమిషములకు ప్రొద్దుటూరు రోడ్డులోని మూలబాటవీధి నుండి అన్నదాత పోరు భారీ ర్యాలీ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. రఘురామిరెడ్డి నేతృత్వంలో జరిగిన ఈ సమావేశంలో నాయకులు, కార్యకర్తలు రైతుల సమస్యలపై పోరాడుతామని పిలుపు నిచ్చారు. యూరియా కొరత వలన రైతులు ఇబ్బంది పడటమే కాకుండా పండించిన పంటకు గిట్టుబాటు ధర లేక రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని విమర్శించారు. జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో సచివాలయాల ద్వారా రైతులకు ఏమి అవసరమైన తక్షణమే సచివాలయం లో ఉన్న అగ్రికల్చర్ అసిస్టెంట్ ద్వారా యూరియా కానీ పొలాలకు సంబంధించినవి ఏవైన ఆర్డర్ పెడితే 48గంటలల్లో రైతులకు అందించేవారని కానీ నేడు కూటమి ప్రభుత్వంలో పొలం పాస్ బుక్కులు పట్టుకొని వ్యవసాయ అధికారుల చుట్టు తిరిగిన యూరియా దొరకడం లేదని కనీసం మాడబ్బు పెట్టి బ్లాక్ మార్కెట్లో 5వందల రూపాయలు పెట్టి కొందామన్నా దొరకకుండా చేసిన ఘనత చంద్రబాబునాయుడుదే నన్నారు.వరి వేయద్దు అన్న చంద్రబాబు రేపు రాష్ట్రంలో ఆహార కొరత వస్తే ఏమితిని బ్రతకాలన్నారు. రాష్ట్రాన్ని ఎక్కడికి తీసుకెళ్లాలని చూస్తున్నాడన్నారు.ఒక మైదుకూరు నియోజకవర్గంలోనే 85శాతం మంది వరి, మిరప, శనిగ హార్టికల్చర్ పంటలు వేస్తున్నారే యూరియా ఎంత అవసరమో అధికారులను అడిగి తెలుసుకోవలసిన బాధ్యత పాలకులకు లేదా అని



ప్రభుత్వాన్ని నాయకులను ప్రశ్నించారు.ఇది అధికారుల పొరపాటా లేక నాయకుల తప్పిదమా అని మండిపడ్డారు, రైతులకు అన్యాయం చేసిన వారు ఎవరు బాగుపడ్డ రోజులు లేవని అన్నారు. అదే జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో నియోజకవర్గంలో 5 మండలాలకు కలిపి ఖరీఫ్ పంటకు గాను ఇన్పుట్ సబ్సిడీ క్రింద రైతులకు 184 కోట్ల 49 లక్షల అరవై నాలుగు వేల పైచిలుక అందించడం జరిగిందన్నారు. అలాగే రైతు ఏ పంట పెట్టుకున్నా కూడా పంట ఇన్సూరెన్స్ కింద జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వమే డబ్బులు కట్టి రైతుకు ఇన్సూరెన్స్ కలిగే సౌలభ్యం కలిగించిందన్నారు. కానీ నేడు రైతుల దగ్గర డబ్బులు కట్టిచ్చు కోవడమే కాకుండా కొన్ని చోట్ల చుక్కల భూములు అని ఇన్సూరెన్స్ కూడా కట్టించు కోలేదన్నారు. ఈ ధగా కోరు రైతు వ్యతిరేక ప్రభుత్వానికి వ్యతిరేఖంగా జరుగు అన్నదాత పోరు కార్యక్రమానికి వేలాదిగా రైతులు మరియు వైస్సార్సీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొని జయప్రదం చేయవలసినదిగా కోరారు. ఈ కార్యక్రమలో మండల వైస్ ప్రసిడెంట్ ఊటుకూరు రఘురామిరెడ్డి, ఇరగంరెడ్డి తిరుపాల్ రెడ్డి,రెడ్యాం వెంకట సుబ్బారెడ్డి, నెట్లపల్లి శివరాం,పల్లపోతుల కిరణ్మయి,మదీనా దస్తగిరి, మహబూబ్ బీ,సర్పంచ్ సుబ్బారెడ్డి తదితర ఎంపీటీసీలు, జడ్పీటీసీలు, సర్పంచ్ లు మరియు వైస్సార్సీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# రాష్ట్ర స్థాయి సేవా రత్న అవార్డు -2025 అందుకున్న యస్.ఖాదర్ బాషా

**పోరుమామిళ్ల మేజర్‌న్యూస్ :** కడప లోని శ్రీహరి డిగ్రీ కళాశాలలో జరిగిన ప్రజా సంకల్ప వేదిక రాష్ట్ర విస్తృతస్థాయి -2025 సమావేశంలో రాష్ట్ర సేవా రత్న అవార్డులలో భాగంగా పోరుమామిళ్ళకు చెందిన షేక్.ఖాదర్ బాషాకు రాష్ట్ర స్థాయి సేవా రత్న అవార్డు అందుకోవడం జరిగింది. ఖాదర్ బాషా చైల్డ్ ఫండ్ ఇండియా లింక్ వర్క్ స్కీం లో లింక్ వర్కర్ గా పని చేస్తూ పోరుమామిళ్ల మరియు కాసినయన మండలాల్లోని గ్రామాలలో హెచ్ ఐ వి, ఎస్ టి ఐ, ల పై అవగాహన కల్పిస్తూ ఉన్నాడు. విస్తృతమైన సేవలు అందించడం వలన రాష్ట్రస్థాయి సేవా రత్న అవార్డు ఎన్నికైనందున అతనికి ప్రజా సంకల్ప వేదిక వారి ఆధ్వర్యంలో అవార్డును బహు కరించారు. ఖాదర్ బాషా కొన్ని గ్రామాలలో గ్రామాలలో హెచ్ఐవి, ఎయిడ్స్ మొదలైన అనేక రకమైన వ్యాధులను గురించి ప్రతి గ్రామం నందు అవగాహన కల్పిస్తూ గ్రామాలలో హెచ్ఐవి,ఎయిడ్స్ మొదలైనటువంటి వ్యాధులను నిర్మూలన చేయడానికి కృషి అత్యంత అభినయ మైనదని తెలియజేయడం. అలాగే




గ్రామాలలో కొన్ని మీటింగ్ లు నిర్వహిస్తూ గ్రామ ప్రజలకు అవగాహన కల్పిస్తూ గ్రామాలకు మరియు దగ్గరలో ఉన్న ఆరోగ్య కేంద్రాలకు పంపించి హెచ్ ఐ వి రక్త పరీక్షలు చేయించడం, అలాగే ప్రతి గ్రామమునందు ప్రజలకి సేవలను అందించటం జరిగినది. ఈ కార్యక్రమం లో ప్రజా సంకల్ప వేదిక ప్రతినిధి శ్రీ మాదిరే రంగస్వామి రెడ్డి వారి బృందం పాల్గొన్నారు.

# నేటి నుంచి వ్యవసాయ కార్మిక సంఘం జాతీయ సమావేశాలు

### జయప్రధం చేయండి - అఖిల భారత ప్రధాన కార్యదర్శి బి. వెంకట్ పిలుపు

**కడప ప్రతినిధి - మేజర్‌న్యూస్:** వ్యవసాయ కార్మిక సంఘం జాతీయ సమావేశాలు ఈనెల 8,9,10 తేదీలలో కడప నగరంలో జరుగుతున్న నేపథ్యంలో 8వ తేదీన జరిగే భారీ ప్రదర్శన బహిరంగ సభను పెద్ద ఎత్తున వ్యవసాయ కార్మికులు పాల్గొని జయప్రదం చేయాలంటూ వ్యవసాయ కార్మిక సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి పి వెంకట్ తెలిపారు. ఆదివారం కడప ప్రెస్ క్లబ్ లో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేసే రకంగా కుట్ర పన్నుతున్నదని ఆయన తెలిపారు. రాష్ట్రంలో వ్యవసాయ భూములను పేదలకు తగ్గకుండా రియల్ ఎస్టేట్ వ్యాపారులకు బహుళ జాతి కంపెనీలకు అప్పనంగా అప్పజెప్తున్నారని ఆయన తెలిపారు. భూమి లేని నిరుపేదలకు భూ పంపిణీ చేయాలని కాని పాలకులు ఆ రకంగా కృషి చేయలేదని ఆయన తెలిపారు. అఖిల భారత జాతీయ సమావేశాలు రాయలసీమ జిల్లాల్లో కడప లో మొట్టమొదటిసారిగా మూడు రోజులపాటు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. వ్యవసాయ కార్మిక సంఘం ఉద్యమంలో కడప జిల్లాకు ప్రత్యేక స్థానం ఉందని జిల్లా సమగ్ర అభివృద్ధి సాగునీరు, త్రాగునీరు పేదలకు భూమి, ఇండ్ల స్థలాలు, కడప ఉక్కు ఫ్యాక్టరీ సాధన కోసం వ్యవసాయ కార్మిక సంఘం అనేక వీరోచిత పోరాటాలు నిర్వహించిందని జిల్లాలో 26వేల మందికి సాగుభూమి, ఇండ్ల స్థలాలు సాధించిందని నిరంతరం రైతులు గ్రామీణ పేదల కోసం రాజీలేని పోరాటాలు నిర్వహిస్తూ సామాజిక న్యాయం, మతసామరస్యం, సంక్షేమ పథకాలు పేదలకు అందాలని పేదల పక్షాన నిలబడి పోరాడుతుందని ఈ క్రమంలో అనేక కేసులకు జైల్లకు సైతం వెనుకాడకుండా జిల్లాలో వ్యవసాయ కార్మిక సంఘం అనేక పోరాటాలకు రూపకల్పన చేసిందని వారు తెలియజేశారు, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా అనేక పోరాటాలు చేసిందని చేస్తూనే ఉంటుందని వారు తెలిపారు ఈ నేపథ్యంలో సెప్టెంబర్ 8,9,10,వ తేదీలలో వ్యవసాయ కార్మిక సంఘం జాతీయ సమావేశాలు కడప నగరంలో నిర్వహించుకోను నేపథ్యం




లో 8,వతేదిన కొత్త బస్టాండ్ దగ్గరలోని అంబేద్కర్ విగ్రహం నుండి భారీ ప్రదర్శనగా బయలుదేరి పాత బస్టాండ్ లోని పూలే విగ్రహం దగ్గర భారీ బహిరంగ సభ కార్యక్రమాన్ని నిర్వహించనున్నామని వారు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతులుగా ఏ,విజయ రాఘవన్ కేరళ లెఫ్ట్ ఫ్రంట్ నాయకులు మాజీ ఎంపీ. రాజ్యసభ సభ్యులు డాక్టర్ శివదాసన్, వ్యవసాయ కార్మిక సంఘం జాతీయ నాయకులు విక్రమ్ సింగ్, ఏపీ రైతు సంఘం అఖిల భారత ప్రధాన కార్యదర్శి విజు కృష్ణన్ , వ్యవసాయ కార్మిక సంక్షేమ బోర్డు చైర్మన్ (కేరళ) చంద్రన్, మహిళా వ్యవసాయ కార్మిక సంఘం జాతీయ కన్వీనర్ లలితా బాలన్, రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రభాకర్ రెడ్డి, వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు దడాల, సుబ్బారావు వి,వెంకటేశ్వర్లు, మహిళా వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కన్వీనర్ శివనాగరాణి తదితరులు హాజరు కానున్నారని కావున మండలంలోని రైతులు వ్యవసాయ కార్మికులు బహిరంగ సభ కార్యక్రమానికి పెద్ద ఎత్తున రావాలని వారు కోరారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి వెంకటేశ్వర్లు జిల్లా కార్యదర్శి వి. అన్వేష్ అధ్యక్షులు శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రంథాలయం అభివృద్ధికి "మోక్షం" ఎప్పుడు?

### చింతకొమ్మదిన్నె ప్రజలు, విద్యార్థుల ఆవేదన




చింతకొమ్మదిన్నె, మేజర్‌న్యూస్ : కడప జిల్లా, చింతకొమ్మదిన్నె మండల కేంద్రంలో ఉన్న గ్రామీణ గ్రంథాలయం గత రెండు దశాబ్దాలుగా అభివృద్ధికి నోచుకోక, పూర్తిగా నిర్లక్ష్యానికి లోనవుతోంది. అభ్యాసకులు, విద్యార్థులకు మార్గదర్శకంగా ఉండాల్సిన ఈ విజ్ఞాన నిలయం, ప్రస్తుతం పాత పుస్తకాలు, పాత పేపర్లు, రామాయణ-మహాభారతాలకే పరిమితమైంది. ప్రస్తుత విద్యార్థుల అవసరాలకు అనుగుణంగా ఆధునిక పుస్తకాలు, పోటీ పరీక్షల కోసం అవసరమైన కరెంట్ అఫైర్స్ మెటీరియల్ లభ్యం కానందున, విద్యార్థులు గ్రంథాలయాన్ని దరిచూడడం లేదని స్థానికులు అంటున్నారు. ఇంతటితో ఆగకుండా, భవనం కూడా అత్యంత జర్ణీభూతమై ఉంది. ప్రహరీ గోడ లేకపోవడం, చుట్టూ ముళ్ళపదలు, కంపచెట్లు పెరిగిపోవడం, వలన పాములు లోపలికి వచ్చే ప్రమాదం నెలకొని ఉందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. విద్యార్థుల జ్ఞానాన్ని అభివృద్ధి చేసేందుకు గ్రంథాలయ అభివృద్ధి అత్యవసరం అని పెద్దలు, యువత సమభవంగా డిమాండ్ చేస్తున్నారు.ఆధునిక పోటీ పరీక్షల పుస్తకాలు, కరెంట్ అఫైర్స్ (ప్రస్తుత సంవత్సరానికి అనుగుణంగా) అందించాలి. పాత పుస్తకాలు క్రమబద్ధంగా విభజించి, అవసరమైన వాటిని మాత్రమే ఉంచాలని భద్రత కోసం గ్రంథాలయానికి ప్రహరీ గోడ నిర్మించాలని ప్రజలు కోరుతున్నారు.

## కాల్ సెంటర్ సేవలను వినియోగించుకోండి

### నేడు సభాభవన్ లో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ నిర్వహణ
### డీఆర్వో విశ్వేశ్వర నాయుడు

**కడప ప్రతినిధి - మేజర్‌న్యూస్:** ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం ఇప్పటికే ప్రారంభించిన మీ కోసం కాల్ సెంటర్ 1100 సేవలను వినియోగించు కోవాలని డీఆర్వో విశ్వేశ్వర నాయుడు ఆదివారం ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. అర్జీదారులు దాఖలు చేసిన తమ అర్జీలు ఇప్పటికీ పరిష్కారం కాకపోయినా, లేదా తమ ఫిర్యాదులకు సంబంధించిన సమాచారం తెలుసుకోవడానికి 1100 నంబర్‌కు కాల్ చేయవచ్చునన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ సమస్యలకు పరిష్కారం పొందాలని డిఆర్వో కోరారు.

**సభాభవన్‌లో పిజిఆర్ఎస్ నిర్వహణ..**

ప్రజల నుంచి ఫిర్యాదులను స్వీకరించి వాటిని పరిష్కరించే ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ ను ఈ సోమవారం సభాభవన్ లో నిర్వహిస్తున్నట్లు డీఆర్వో విశ్వేశ్వర నాయుడు తెలిపారు. అర్జీదారులు వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవడానికి (మీకోసం డాట్ ఏపీ డాట్ జివో వి డాట్ ఇన్) వెబ్సైట్ నందు వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవచ్చును. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ అర్జీల స్వీకరణ కార్యక్రమాన్ని జిల్లా కేంద్రంతో పాటు మండల, మున్సిపల్ స్థాయిలో కూడా నిర్వహిస్తామన్నారు. అర్జీదారులు ఈ విషయాన్ని గమనించి తమ ఫిర్యాదులను సమీపంలోని మండల కార్యాలయాలు లేదా మున్సిపల్ కార్యాలయాలలో కూడా సమర్పించుకోవచ్చునన్నారు

**డయల్ యువర్ కలెక్టర్ కార్యక్రమం..**

డయల్ యువర్ కలెక్టర్ కార్యక్రమాన్ని సోమవారం ఉదయం 9.30 నుండి 10 గంటల వరకు జరుగుతుందన్నారు.ప్రజలు 08562-244437 ల్యాండ్ లైన్ నెంబరుకు ఫోన్ చేసి తమ సమస్యలను విన్నవించుకోవచ్చునన్నారు. ప్రజలు ఈ విషయాన్ని గుర్తించి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని డీఆర్వో ఆ ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.

## చంద్రగ్రహణం ఎఫెక్ట్

### వెల్లాల ఆలయం మూసివేత




**రాజుపాళెం, మేజర్‌న్యూస్:** చంద్రగ్రహణం సందర్భంగా జిల్లాలో ప్రసిద్ధిగాంచినవెల్లాల శ్రీ చెన్నకేశవ సంజీవరాయ స్వామి ఆలయాన్ని ఆదివారం మధ్యాహ్నం 12 గంటలకు మూసివేశారు గ్రహణం కారణంగా మండలంలోని పలు ఆలయాలను మూసి వేయడం జరిగింది పురాతన టంగుటూరు శ్రీమదన గోపాల స్వామి శ్రీసోమేశ్వర స్వామి అర్కటవేముల లోని శ్రీ వేణుగోపాల స్వామి శివాలయం గంగమ్మ ఆలయం చంద్రగ్రహణంతో మూతపడ్డాయి గ్రహణ కాలం రాత్రి 9-56 గంటల నుండి అర్ధరాత్రి 1-26 గంటల వరకు ఉంటుందని అర్చకులు తెలిపారు సోమవారం తెల్లవారుజాము నుండి ఆలయశుద్ధి సంప్రోక్షణ మూల విరాట్లకు అభిషేకాలు పూజలు అనంతరం దర్శనానికి భక్తులను అనుమతిస్తారు.

## గ్రహణం వలన ఆలయం మూసివేత

**చక్రాయపేట మేజర్‌న్యూస్:** గండి క్షేత్రం ఆంజనేయస్వామి ఆలయంలో ఆదివారం సాయంత్రం గ్రహణ వలన ఆలయం మూసివేయడం జరిగిందని, అసిస్టెంట్ కమిషనర్ మరియు కార్యనిర్వహణాధికారులు ఆలయ ప్రధాన అర్చకులు తెలిపారు. ఈ సందర్భంగా పత్రికా ముఖంగా తెలియజేస్తూ కడప జిల్లా చక్రాయపేట మండలం మారేళ్ళ మడక గ్రామం గండి క్షేత్రం నందు వెలసి ఉన్న శ్రీ వీరాంజనేయ స్వామి వారి దేవస్థానం తేదీ 07-09-2025 ఆదివారం చంద్రగ్రహణం సందర్భంగా సాయంకాలం 4:00 గంటల వరకు భక్తులకు శ్రీ స్వామివారి దర్శనం అందుబాటులో వుంచి తదుపరి ఆలయ ప్రధాన అర్చకులు శ్రీ వి కేసరి స్వామి మరియు ఆలయ సిబ్బంది దేవస్థానము తలుపులు మూసి తాళములు వేశారు. తదుపరి సోమవారము అనగా తేదీ 8-9-2025 ఉదయము 5:00 గంటల నుంచి స్వామి వారికి శుద్ధి, పుణ్యాహవాచనం, మహా నివేదన తదితర కార్యక్రమములు అనంతరము భక్తులకు స్వామివారి పునర్దర్శనం ఏర్పాటు చేయబడునని ఆలయ అసిస్టెంట్ కమిషనర్ మరియు కార్య నిర్వహణ అధికారి తెలియజేయడమైనది. తెలిపారు

## వడ్డెర కార్పొరేషన్ డైరెక్టర్‌కు సత్కారం



**కడప రూరల్ - మేజర్‌న్యూస్:** తెలుగుదేశం పార్టీలో నిబద్ధత గల నేతకు రాష్ట్ర డైరెక్టర్ పదవి లభించడం అభినందనీయమని టిడిపి నేతలు పేర్కొన్నారు. కడప నగరం 3 వ డివిజన్ కు చెందిన టిడిపి నేత వెంకటసుబ్బయ్యకు రాష్ట్ర వడ్డెర కార్పొరేషన్ డైరెక్టర్ పదవి రావడంతో ఆదివారం ఆయనను కలిసి టిడిపి నేతలు శాలువా, పూలమాల వేసి సత్కరించారు. ఈ సందర్భంగా టిడిపి నేతలు మాట్లాడుతు ఎన్నో సంవత్సరాలనుండి పార్టీలో క్రమశిక్షణతో పార్టీ అభివృద్ధికి, విజయానికి వెంకట సుబ్బయ్య కృషి చేసారని కొనియాడారు. ఆయన పార్టీకి చేసిన సేవను గుర్తించి పార్లమెంట్ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, ఎమ్మెల్యే మాధవి పదవి వచ్చేందుకు కృషి చేశారని పేర్కొన్నారు. వెంకట సుబ్బయ్యకు పదవి రావడానికి కృషి చేసిన శ్రీనివాస్ రెడ్డి, ఎమ్మెల్యే మాధవిలకు వారు కృతజ్ఞతలు తెలిపారు. వెంకటసుబ్బయ్య డైరెక్టర్ పదవికి వన్నె తేవాలని వారు కోరారు. కార్యక్రమంలో టిడిపి నేతలు కొమ్మలపాటి చక్రి, రాయుడు, ఖాజాపీర్, జనార్దన్, రామాంజి, హనుమంతు, రమణ ఇతర నేతలు ఉన్నారు.

## శ్రీ అగస్త్యేశ్వర స్వామి దేవస్థానంలో హెూమాలు



**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** పట్టణ నడిబొడ్డున వున్న అగస్త్యేశ్వర ఆలయంలో ఆదివారం భాద్రపద పౌర్ణిమ సందర్భంగా ఆలయంలో స్వామివారికి అమ్మవారికి తెల్లవారుజాము నుండి మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకములు, కుంకుమార్చనలు, ఉదయం 6 గంటలకు గోపూజతో ప్రారంభమై చండీ మహా హెూమములు చాలా ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమములు సహాయ కమిషనర్ ఆలయ ఈవో జే వెంకటసుబ్బయ్య ఆధ్వర్యంలో అర్చక స్వాములచే ఘనంగా జరిగినాయి.

## రైతులకు ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటాం
## జడ్పిటిసి మారెడ్డి లతా రెడ్డి

### పులివెందుల నియోజకవర్గంలో నీటి సమస్యలు శాశ్వత పరిష్కారం
### హంద్రీనీవా నుంచి ఎర్రబల్లె చెరువుకు వస్తున్న కృష్ణాజలాలను
### పరిశీలించిన పులివెందుల జడ్పిటిసి మారెడ్డి లతా రెడ్డి



**పులివెందుల, మేజర్‌న్యూస్ :** హంద్రీనీవా కృష్ణాజలాలతో పులివెందుల రైతులకు ఊరట మారెడ్డి లతా రెడ్డి ఇచ్చిన హామీని నెరవేర్చడం జరిగిందని పులివెందుల జడ్పీటీసీ ఉపఎన్నిక సమయంలో రైతులకు ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటూ, నామాల గుండు సమీపంలో హంద్రీనీవా కృష్ణాజలాలను స్వయంగా పరిశీలించిన పులివెందుల జడ్పిటిసి మారెడ్డి లతారెడ్డి పరిశీలించారు.పులివెందుల టీడీపీ ఇంచార్జ్ బీటెక్ రవి కృషి ఫలంగా హంద్రీనీవా నీరు పులివెందుల వరకు చేరిందని కూటమి నాయకులు పేర్కొన్నారు.సీఎం చంద్రబాబు నాయుడు తీసుకున్న చొరవ ప్రధాన కారణమని కూటమి నాయకులు, కార్యకర్తలు తెలిపారు. రైతుల కోసం సీఎం చంద్రబాబు ఇచ్చిన హామీని కూటమి ప్రభుత్వం అమలు చేస్తోంది. ఇకపై పులివెందుల నియోజకవర్గంలో నీటి సమస్యలు శాశ్వతంగా పరిష్కరించేలా కృషి చేస్తాంఅని మారెడ్డి లతా రెడ్డిపేర్కొన్నారులిదశాబ్దాల కల - మాజీ సీఎం జగన్ చేయలేని పనిని ఇప్పుడు మారెడ్డి లతా రెడ్డి చూపించారు. హంద్రీనీవా నీరు చేరడంతో రైతులు ఆనందం వ్యక్తం చేస్తూ కూటమి ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## గుర్తుతెలియని వాహనం ఢీకొని వ్యక్తి మృతి



**మైదుకూరు, మేజర్‌న్యూస్ :** మైదుకూరు మున్సిపాలిటీ పరిది, లోని కడప - నంద్యాల బైపాస్ రోడ్డులో ఆదివారం మధ్యాహ్నం జరిగిన రోడ్డు ప్రమాదంలో గుర్తు తెలియని వాహనం ఢీకొని వ్యక్తి దుర్మరణం చెందారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం కలసపాడు టౌన్ లో గల డిసిసి బ్యాంకులో అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ గా పనిచేస్తున్న షేక్ ఖాదర్ హుస్సేన్ (53) ఆదివారం మధ్యాహ్నం తన సొంత పనుల మీద పొద్దుటూరు కి వెళ్లి తిరిగి కలసపాడుకు వస్తుండగా మైదుకూరు సమీపానా నంద్యాల - కడప బైపాస్ లో మోటార్ సైకిల్ పైన వేళ్తున్న ఖాదర్ హుస్సేన్ ను గుర్తు తెలియని వాహనం ఢీ కొనడంతో డివైడర్ పైన పడి అక్కడి కక్కడే మృతి చెందినట్లు మైదుకూరు అర్బన్ ఎస్ఐ చిరంజీవి తెలిపారు. మృతునికి ముగ్గు రు పిల్లలు ఒక కుమారుడు కువైట్లో ఉన్నాడని ఇద్దరు ఆడపిల్లలు డిగ్రీ చదువు తున్నారన్నారు. ఎస్.ఐ. చిరంజీవి కేసు నమోదు చేసి ధర్యాప్తు చేపట్టారు.

## ముఖ్యమంత్రి సహాయ నిధి పేదలకు వరంలాంటిది

### భూమిరెడ్డి ఉమాదేవి



**పులివెందుల మేజర్‌న్యూస్ :** ముఖ్యమంత్రి సహాయ నిధి పేద ప్రజలకు ఒక వరం లాంటిదని ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి సతీమణి ఉమాదేవి పేర్కొన్నారు. ఈ కార్యక్రమా ల్లో భాగంగా ఆదివారం ఎమ్మెల్సీ రాంగోపాల్ రెడ్డి నివాసంలో ముఖ్యమంత్రి సహాయనిధి, ఎల్ఓసిలను లబ్ధిదారులకు భూమిరెడ్డి ఉమాదేవి చేతుల మీదుగా చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఉమాదేవి మాట్లాడుతూ అనారోగ్యంతో వివిధ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఆర్థిక సహాయం కోసం ఎదురుచూస్తున్న వారికి సీఎం సహాయ నిధి ఆర్థిక సహాయం ఎంతో సహాయపడుతుందని, ఎవరైనా పేదవారు అనివార్య పరిస్థితులలో ప్రవేట్ ఆసుపత్రులలో చేరి ఆర్థిక ఇబ్బందులకు గురైతే వారికోసం ప్రభుత్వ ఆసుపత్రిలోనే కార్పొరేట్‌కు ధీటుగా వైద్యసేవలు ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి అందిస్తున్నారని, ఈ సేవలను పేదవారు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అనంతరం లబ్ధిదారులు మాట్లాడుతూ ఎమ్మెల్సీ రాంగోపాల్ రెడ్డి చొరవతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకువెళ్లి సీఎం సహాయధినిది నుండి పేదలకు చేస్తున్నటువంటి సహాయ సహకారాల పట్ల హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో లబ్ధిదారులు టిడిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## జూదం ఆడుతున్న 5గురు అరెస్ట్, నగదు స్వాధీనం

**చాపాడు, మేజర్‌న్యూస్ :** చాపాడు మండలపరిధిలోని చిన్నగురవలూరు గ్రామం సమీపాన గల డంప్ యార్డ్ సమీపంలో ఆదివారం మంగతాయి జూదం ఆడుతున్న ఐదు మందిని చాపాడు ఎస్.ఐ. చిన్న పెద్దయ్య వారి బృందం వెళ్లి 5మందిని అరెస్ట్ చేసి వారి వద్ద నుండి 1,610 రూపాయలు నగదు, 52 పేకముక్కలు స్వాధీనం చేసుకొన్నామని తెలిపారు. ఎస్ ఐ చిన్న పెద్దయ్య మాట్లాడుతూ మండల పరిధిలో ఎక్కడైనా, ఎంతటివారైనా అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే ఉపేక్షించేది లేదని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్.ఐ. చిన్న పెద్దయ్య మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ అంతరాయం

**లింగాల మేజర్‌న్యూస్ :** లింగాల మండలం లోని లింగాల మండల విద్యుత్ లింగాల, వెలిదండ్ల ఏఈ రమేష్ బాబు మాట్లాడుతూ8.9.2025 వ తేదీ అనగా, సోమవారం ఉదయం నుంచి ర్డస్ వర్క్ జరుగుతున్న కారణంగా ఉదయం 11.00 గంటల నుండి సాయంత్రం 6.00 గంటల వరకు వెలిదండ్ల సబ్ స్టేషన్ నుండి 11 కెవి కర్ణ పాపయ్య పల్లె ఫీడర్ విద్యుత్ సరఫరా అంతరాయం ఏర్పడుతుంది.

## ఎంపీటీసీ రమేష్‌కు పిత్రు వియోగం



**కలసపాడు. మేజర్‌న్యూస్ :** కలస పాడు మండలం లోని హృదయ పేట గ్రామంలో శని వారం మధ్యాహ్నం 2గంటలకు ఎంపీటీసీ రమేష్ తండ్రి బాలశౌరి మరణించారు. ఈ విషయాన్ని తెలుసుకుని కుమారులు, కుమార్తెలు, కోడళ్ళు , మనుమలు, మనుమరాలు,అందరూ వచ్చి ఆయన ఆత్మ విశ్రాంతి కోసం ప్రత్యేక ప్రార్ధనలు జరిపారు. ఈ కార్యక్రమంలో విచారణ గురువు ఫాదర్. కొత్తపల్లి మనోహర్ మరియు గ్రామ ప్రజలు, బంధువులు, పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# రోగులు కోలుకోవడంలో ఫిజియోథెరపీ పాత్ర కీలకం

## నేడు ప్రపంచ ఫిజియోథెరపీ దినోత్సవం

**కడప టౌన్, మేజర్ న్యూస్:** ప్రపంచ ఫిజియోథెరపీ దినోత్సవం అనేది సెప్టెంబర్ 8 న జరుపుకునే అంతర్జాతీయ దినోత్సవం. ఇది ఫిజియోథెరపీని (భౌతిక చికిత్స) ప్రోత్సహించడం, రోగులకు సహాయపడే ఫిజియోథెరపిస్టుల పనిని గుర్తించడం,ప్రజలలో ఫిజియోథెరపీ గురించి అవగాహన పెంచడమే లక్ష్యం. 1996 లో వరల్డ్ కాన్ఫెడరేషన్ ఆఫ్ ఫిజికల్ థెరపీ (డబ్ల్యూ.సి.పి.టి) ఈ దినోత్సవాన్ని ప్రారంభించింది. ఫిజియోథెరపీ ఒక ముఖ్యమైన ఆరోగ్య సంరక్షణ రంగం అని చెప్పవచ్చు.ప్రపంచ ఫిజియోథెరపీ దినోత్సవం ప్రాముఖ్యత ప్రజలకు తెలియజేయడం ఈ దినోత్సవం ముఖ్య ఉద్దేశ్యం. అలాగే ఫిజియోథెరపిస్టులను గౌరవించడం జరుగుతుంది. రోగులు కోలుకోవడంలో కీలక పాత్ర పోషించే ఫిజియోథెరపిస్టుల కృషిని గుర్తించి,వారిని అభినందిస్తారు. జిల్లా కేంద్రమైన కడప నగరంలోనే 50 కి పైగా ఫిజియోథెరపీ కేంద్రాలు ఉన్నాయి. సుమారు 100 మంది ఫిజియోథెరపిస్టులు వైద్య సేవలు అందిస్తున్నారు. జిల్లాలో 200 కు పైగా ఉన్న ఫిజియోథెరపీ క్లినిక్ ల ద్వారా ప్రజలు చికిత్సలు పొందుతున్నారు. ప్రస్తుత కాలంలో ఫిజియోథెరపీ ప్రాముఖ్యత, అవసరం పెరిగింది. అలాగే సామాన్య ప్రజలు కూడా ఫిజియోథెరపీ పై అవగాహన కలిగి ఉన్నారు. ఈ నేపథ్యంలో మండల కేంద్రాల్లోనూ ఫిజియోథెరపీ వైద్య సేవలు లభిస్తున్నాయి. కీళ్ల నొప్పులు, కదలికల సమస్యలు, శారీరక గాయాలు, కండరాల బలహీనత వంటి అనేక సమస్యల నుండి కోలుకోవడానికి ఫిజియోథెరపీ సహాయపడుతుంది. వరల్డ్ కాన్ఫెడరేషన్ ఆఫ్ ఫిజికల్ థెరపీ 1951లో స్థాపించబడింది. ఈ స్థాపించిన తేదీని గుర్తు చేసుకోవడానికి 1996 లో వరల్డ్ ఫిజియోథెరపీ డే ను ప్రారంభించారు. ఈ దినోత్సవం ప్రపంచవ్యాప్తంగా ఫిజియోథెరపీ పట్ల అవగాహనను పెంచుతుంది. ఆరోగ్య సంరక్షణలో ఫిజియోథెరపిస్టుల పాత్రను ముఖ్యంగా గుర్తుచేస్తుంది. ఆరోగ్య సంరక్షణలో ఫిజియోథెరపీ సేవలను ప్రజలకు విస్తృతంగా తెలియజేస్తారు. ఫిజియోథెరపీ ద్వారా మందులు లేకుండా ఆరోగ్య సమస్యలు పరిష్కరిస్తారు.

**రాలేని వారికి ఇంటి వద్దకే వెళ్లి చికిత్సలు**

**డాక్టర్ తన్మయ్, ప్రముఖ ఫిజియోథెరపిస్ట్,కడప.**



తీవ్ర అనారోగ్యం లేదా మంచంలో ఉండి క్లినిక్ కు రాలేని వారికి ఇంటి వద్దకే వెళ్లి ఫిజియోథెరపీ చేస్తున్నాం.కడప నగరంలోని నాగరాజు పేట లో తన్మయ్ ఫిజియో వరల్డ్ క్లినిక్ నిర్వహిస్తున్నాము. అత్యాధునిక ఫిజియోథెరపీ వైద్య పరికరాలు, అనుభవజ్ఞులైన సిబ్బంది ఉన్నారు. మోకాళ్ళ నొప్పి,పక్షవాతం నడుము,భుజాలు,మెడ నొప్పులు, డిస్క్ సమస్యలు, రుమటాయిడ్ ఆర్థరైటిస్, స్పోర్ట్స్ ఇంజూరిస్ లకు ఫిజియోథెరపీ చేస్తున్నాం. సయాటికా, మూతి వంకర, పిల్లలలో వచ్చే బుద్ధి మాంద్యం లకు చికిత్సలు అందిస్తున్నాం. మాన్యువల్ లింఫాటిక్ డ్రైనేజ్ మసాజ్ మా ప్రత్యేకత. క్లినిక్‌కు రాలేని వారు తన్మయ్ ఫిజియో వరల్డ్, సెల్ నెంబర్ 9676951858 ను సంప్రదించాలి.

## ఉచిత విద్య ఉపాధ్యాయ బృందం కి రాష్ట్ర స్థాయి సేవా రత్న అవార్డు ప్రధానం

**ఉచిత విద్య ఉపాధ్యాయ బృందం సేవలు ఆదర్శవంతవంతమైనవి**

**ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హై కోర్ట్ న్యాయవాది మదిరే రంగసాయి రెడ్డి**




**పులివెందుల మేజర్‌న్యూస్ :** స్నేహిత అమృత హస్తం సేవాసమితి ఉచిత విద్య ఉపాధ్యాయ బృందం సేవలు ఆదర్శవంతమైనవి అని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హై కోర్ట్ న్యాయవాది మదిరే రంగసాయి రెడ్డి పేర్కొన్నారు. కడప పట్టణం లో శ్రీహరి డిగ్రీ కళాశాల లోఆదివారం ఏర్పాటు చేసిన ప్రజా సంకల్ప వేదిక విస్తృత సమావేశం లో రాష్ట్ర స్థాయి సేవా రత్న అవార్డు ప్రధానోత్సవ కార్యక్రమం లో మదిరే రంగసాయి రెడ్డి మాట్లాడుతూ పులివెందుల నియోజకవర్గం లోని స్నేహిత అమృత హస్తం సేవాసమితి అధ్యక్షులు రాజు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అనేక విశిష్ట సేవా కార్యక్రమా లలో ఉచిత విద్య ఉపాధ్యాయ బృందం చే గత 16 సంవత్సరాలు గా చేపడుతున్న పేద, మధ్యతరగతి విద్యార్థుల కొరకు ఉచిత కోచింగ్ లు, పలు విద్యా పరమైన సేవలు అమోఘం అని, దాదాపు ప్రభుత్వ మరియు ప్రయివేట్ రంగాలలో విధులు నిర్వహిస్తున్న 39 మంది ఉపాధ్యాయ, అధ్యాపక బృందం ఒకే వేదిక పై స్వచ్ఛందంగా సేవలు అందించడం ఆదర్శవంతమైనవి అని, అలాగే కోవిడ్ లాంటి విపత్తు లలో కోవిడ్ ఆది నుండి అంతం వరకు స్నేహిత అమృత హస్తం సేవాసమితి బృందం ప్రాణాలను సైతం ఫణం గా పెట్టి చేసిన సేవలను ప్రజా సంకల్ప వేదిక గుర్తించి ఈ రాష్ట్ర స్థాయి అవార్డు అందజేస్తున్నామని అన్నారు. ఈ సందర్బంగా ప్రజా సంకల్ప వేదిక జాతీయ అధ్యక్షులు మరియు ఆంధ్రప్రదేశ్ హై కోర్ట్ న్యాయ వ్యాది మదిరే రంగసాయి రెడ్డి,ప్రజా సంకల్ప వేదిక రాష్ట్ర మహిళ,శిశు సంక్షేమ కో ఆర్డినేటర్ విజయ, ఇజ్రాయెల్ ల చేతులమీదుగా స్నేహిత అమృత హస్తం సేవాసమితి అధ్యక్షులు మొమ్మెల రాజు కి రాష్ట్ర స్థాయి సేవా రత్న అవార్డు తో ప్రశంసా పత్రం మరియు మెమెంటో అందజేసి దుశ్యాలువాతో ఘనంగా సన్మానించి, ఉచిత విద్య ఉపాధ్యాయ బృందం ని ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమం లో ఉచిత విద్య ఉపాధ్యాయ బృందం డాక్టర్ శేష మహేశ్వరమ్మ, శ్రీదేవి, డాక్టర్ రాజమోహన్ రెడ్డి, వెంకటనారాయణ,అమర్ నాథ్ రెడ్డి, శ్యామ్ కుమార్ రెడ్డి, రామక్రిష్ణ రెడ్డి, శివ గంగాధర్ రెడ్డి,సేవాసమితి బృందం శ్రీ రాజా కళా నిలయం డాన్స్ మాస్టర్ రాజా,ల్యాబ్ టెక్నీషియన్ సురేష్,లింగాల మండల కో. ఆర్డినేటర్ మస్తాన్ బాషా, బండారు రాజా,రాజు తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగ, ఉపాధ్యాయుల సమస్యలు పట్టవా ?

**కూటమి ప్రభుత్వంపై యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి లక్ష్మీరాజ విసుర్లు**




**కడప ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్** ఈ సందర్భంగా లక్ష్మి రాజు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 15 నెలలు పూర్తి అవుతున్నా ఉద్యోగ, ఉపాధ్యాయుల సమస్యలపై దృష్టి సారించకపోవడం తగదన్నారు. ఎన్నికలకు ముందు కల్లి బొల్లి కబుర్లు చెప్పి ఉద్యోగుల అండదండలతో అధికారంలోకి వస్తున్న పాలకవర్గాలు తీరా అధికారంలోకి వచ్చాక ఉద్యోగులను విస్మరించడం పరిపాటిగా మారిందన్నారు. గత పాలకుల విధానాల్ని ఈ ప్రభుత్వం కూడా కొనసాగిస్తున్నదని విమర్శించారు. ఎన్నికలకు ముందు ఉద్యోగ, ఉపాధ్యాయులకు మెరుగైన వేతనాలు ఇస్తామని, ఉద్యోగులకు చెల్లించాల్సిన బకాయిలన్నింటిని రోడ్ మ్యాప్ ప్రకటించి ఏడాదిలోగా చెల్లిస్తామని ప్రకటించిన కూటమి పెద్దలు ఇచ్చిన హామీలను మరచిపోయినట్లు వ్యవహరిస్తున్నారన్నారు. 2023 జూలై మాసం నుండి వేతన సవరణ చేపట్టి 12వ పిఆర్సీని అమలు చేయాల్సి ఉన్నప్పటికీ పట్టించుకున్న పాపాన పోవడం లేదన్నారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో నియమించిన పిఆర్సీ చైర్మన్ డాక్టర్. మన్మోహన్ సింగ్ రాజీనామా చేసినప్పటికీ నూతన చైర్మన్ ను నియమించడంలో కూటమి ప్రభుత్వం పూర్తిగా వైఫల్యం చెందిందన్నారు. ఉద్యోగులకు చెల్లించాల్సిన బకాయిలను చెల్లించడం పట్ల చిత్తశుద్ధి ప్రదర్శించడం లేదన్నారు. ఉద్యోగ, ఉపాధ్యాయులకు 30 వేల కోట్ల రూపాయల బకాయిలను చెల్లించాల్సి ఉన్నప్పటికీ కేవలం 7500 కోట్ల రూపాయలు మాత్రమే చెల్లించి చేతులు దులుపుకున్నారన్నారు. మిగతా బకాయిల చెల్లింపుల పట్ల స్పష్టమైన రోడ్ మ్యాప్ ప్రకటించలేదన్నారు. ఉద్యోగులకు చెల్లించాల్సిన నాలుగు డి.ఎ ల కోసం ఉద్యోగులు ఎదురుచూపులు చూస్తున్నారన్నారు. ఉద్యోగ, ఉపాధ్యాయులకు జీవన్మరణ సమస్యగా ఉన్న కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేసే విషయంలో ఒక్క అడుగు కూడా ముందుకు వేయలేదన్నారు. 2004 సెప్టెంబర్ కు ముందు నోటిఫికేషన్ ఇచ్చిన ఉద్యోగ, ఉపాధ్యాయులకు పాత పెన్షన్ అమలు చేసే జీవో 57ను అమలు చేయడంలో పాలకులు పూర్తిగా విఫలమయ్యారన్నారు. దశాబ్దాలుగా పెండింగ్లో ఉన్న ఉమ్మడి సర్వీస్ రూల్స్ సమస్యను పరిష్కరించడంలో పాలకులు మీనమేషాలు లెక్కిస్తున్నారన్నారు. యుటిఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మాదన విజయకుమార్, పాలెం మహేష్ బాబు లు మాట్లాడుతూ అధికారంలోకి రాక మునుపు ప్రభుత్వ విద్యారంగ పరిరక్షణే ధ్యేయంగా ప్రకటించిన కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టాక ప్రభుత్వ విద్యారంగాన్ని బలహీన పరచడమే ధ్యేయంగా పనిచేస్తున్నదన్నారు.

# రాష్ట్ర, జిల్లాస్థాయి అవార్డు గ్రహీతలకు ఏపీటీఎఫ్ ఘన సన్మానం




**పోరుమామిళ్ల మేజర్‌న్యూస్ :** పోరుమామిళ్లలోని ఏపీటీఎఫ్ 257 ఆధ్వర్యంలో పోరుమామిళ్ల, కలసపాడు, కాశినాయన, బి కోడూరు, బి మఠం మండలాల రాష్ట్ర, జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీతలకు ఏపీటీఎఫ్ కార్యాలయంలో ఆదివారం ఘనంగా సన్మానించారు. భావితరాల బంగారు భవిష్యత్తును తీర్చిదిద్దుతున్న ఉపాధ్యాయులకు ఉపాధ్యాయ దినోత్సవ సందర్భంగా అవార్డు గ్రహీతలను సన్మానించుకోవడం మనందరి బాధ్యత అని ఏ పి టి ఎఫ్ జిల్లా అధ్యక్షుడు ఖాదర్ భాష మరియు జనరల్ సెక్రెటరీ శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ స్ఫూర్తితో ఉపాధ్యాయ వృత్తిని ఎంచుకొని విద్యార్థులలో విజ్ఞానజ్యోతినీ వెలిగిస్తూ, అంకితభావంతో పనిచేస్తూ భావితరాలకు మార్గదర్శకులు కావాలని, రాబోయే కాలంలో మరిన్ని రాష్ట్ర జాతీయ అవార్డులు పొందాలని సభ అధ్యక్షత వహించిన సత్తార్ కోరారు. విద్యార్థులకు చదువు నేర్పించడంతో పాటు పిల్లల భవిష్యత్తు తీర్చిదిద్దే అత్యంత గౌరవమైన స్థానంలో ఉండేవారు ఉపాధ్యాయులని మండల విద్యాశాఖ అధికారులు కొండిశెట్టి, మహమ్మద్ షఫీ, రాజశేఖర్ రెడ్డి, నిర్మల లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏపిటిఎఫ్ రాష్ట్ర కౌన్సిలర్లు సురేంద్ర నాథ్ రెడ్డి భాస్కర్ రెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు రమణారెడ్డి శ్రీనివాసరెడ్డి భూపాల్ రెడ్డి సుబ్బయ్య వెంకటరామిరెడ్డి కిరణ్ కుమార్ జిల్లా సెక్రెటరీ కృష్ణారెడ్డి వెంకట్రామిరెడ్డి అన్వర్ భాష లతో పాటు ఐదు మండలాల ఏపీటీఎఫ్ కార్యకర్తలు మిత్రులు పాల్గొన్నారు

# ద్విచక్ర వాహనము ప్రమాదవశాత్తు వ్యక్తి మృతి



**కలసపాడు మేజర్‌న్యూస్ :** మండలంలోని కలసపాడు టౌన్ లో కలసపాడు డిసిసి బ్యాంకులో పనిచేస్తున్న షేక్ ఖాదర్ హుస్సేన్ ఆదివారం మధ్యాహ్నం మైదుకూరు దగ్గర బైక్ యాక్సిడెంట్ వల్ల చనిపోవడం జరిగింది తన సొంత పనుల మీద పొద్దుటూరు కి వెళ్లి తిరిగి కలసపాడుకు వస్తుండగా మైదుకూరులోని నంద్యాల రోడ్డు వద్ద ఉన్న శివపురి బైపాస్ వెనుక డివైడర్ దగ్గర బైకు యాక్సిడెంట్ అయి చనిపోయినట్లు మైదుకూరు పోలీసులు తెలిపారు మృతునికి ముగ్గురు పిల్లలు ఒక కుమారుడు కువైట్లో ఉన్నాడు ఇద్దరు ఆడపిల్లలు డిగ్రీ చదువుతున్నారు తండ్రి మరణ వార్త విని పిల్లలు భార్య శోకసముద్రంలో మునిగిపోయారు ఈ విషాదం కలసపాడులో చాలా దిగ్భ్రాంతిని గురి చేసింది మండలంలో అందరికీ కలుపుకొని తలం కలవాడని మంచి గుర్తింపు పొందని వ్యక్తిగా పేరు ఉన్నది

# పేకాట స్థావరాల పైన దాడి

# 10మంది అరెస్టు నగదు స్వాధీనం



**మైదుకూరు మేజర్‌న్యూస్ :** కడప ఎస్పీ ఈ.జి. అశోక్ కుమార్ ఆదేశాల మేరకు, మైదుకూరు డీఎస్పీ జి.రాజేంద్ర ప్రసాద్ పర్యవేక్షణలో మైదుకూరు మండలం భైరవకోన నందు శనివారం అర్ధరాత్రి పేకాట ఆడుతున్న 10 మందిని అరెస్ట్ చేసి వారి వద్ద నుండి రూ.1,57,000/- ల నగదును స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేయడం జరిగిందని డిఎస్పి రాజేంద్రప్రసాద్ తెలిపారు. పేకాట ఆడుతూ పారిపోయిన మరో 8 మంది పై కూడా కేసు నమోదు చేయడం జరిగిందని అయన తెలిపారు. ఈ దాడులలో మైదుకూరు అర్బన్ పోలీసుస్టేషన్ ఎస్ఐ చిరంజీవితో పాటు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.ఈ సందర్భంగా ప్రతి శనివారం రాత్రి భైరవకోన నందు నిద్ర చేయడానికి వెళ్లే ప్రజలు దైవ సంబంధిత కార్యక్రమాలలో మాత్రమే పాల్గొనాలని, అసాంఘిక కార్యక్రమాలలో ఎవరైనా పాల్గొంటే వారి పై కఠిన చర్యలు తీసుకోబడతాయని డిఎస్పి రాజేంద్రప్రసాద్ హెచ్చరించడం జరిగింది.

# టిడిపి నాయకులు వెంకటరామిరెడ్డికి సేవ రత్న అవార్డు



**పులివెందుల మేజర్‌న్యూస్ :** పులివెందుల పట్టణ టిడిపి మాజీ అధ్యక్షుడు వెంకటరామిరెడ్డి సేవా దృక్పథానికి ప్రజా సంకల్ప వేదిక జాతీయ అధ్యక్షులు ఆంధ్రప్రదేశ్ హై కోర్టు న్యాయవాది అయిన మదిరే రంగసాయి రెడ్డి తెలుగు దేశం పార్టీ సీనియర్ నాయకులు మద్దూరు వెంకటరామి రెడ్డి చేసిన సేవలను గుర్తించి వారికీ స్టేట్ లెవెల్ సేవారత్న అవార్డు ఇచ్చి కడప లో ఘనంగా సత్కరించడం జరిగింది. ఈ సందర్భంగా వెంకట్రామిరెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్కరు సేవా దృక్పథం అలవర్చుకోవాలని అప్పుడే జీవితానికి ఒక సార్ధకత ఉంటుందని పేర్కొన్నారు.

# విజిబుల్ పోలీసింగ్‌తో ప్రజల భద్రతకు భరోసా



**కడప క్రైమ్ మేజర్‌న్యూస్ :** జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణకు ఎస్పీ అశోక్ కుమార్ ఆదేశాల మేరకు ఆదివారం పోలీసులు విజిబుల్ పోలీ సింగ్‌ను మరింత బలోపేతం చేశారు. ఈ కార్యక్రమం ద్వారా పోలీసులు ప్రజలకు మరింత చేరువై, నేరా లను నియంత్రించేందుకు, రోడ్డు భద్రతా నిబంధనలపై అవగాహన కల్పించేందుకు కృషి చేస్తున్నారు. వాహనాలను క్షుణ్ణంగా తనిఖీ తనిఖీ చేసి నిషేధిత వస్తువులు, గంజాయి, ఇతర వస్తువులు అక్రమ రవాణా జరగ కుండా చర్యలు చేపట్టారు. ప్రజలు సైబర్ నేరాల బారిన పడకుండా జాగ్ర త్తలు, తీసుకోవాల్సిన చర్యలపై అవగాహన కల్పించారు. వాహనదారులకు రోడ్డు భద్రతా నియమాలపై అవగాహన కల్పిం చారు. సెల్ ఫోన్ డ్రైవింగ్, డ్రంకెన్ డ్రైవింగ్ వంటి ప్రమాదకరమైన చర్యలకు దూరంగా ఉండాలని హెచ్చరించారు. విజిబుల్ పోలీసింగ్ ద్వారా పోలీసులు ప్రజల మధ్య ఉంటూ భద్రతకు భరోసా కల్పిస్తున్నారు.

# పోతులూరి శ్రీ వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయం తలుపులు మూసివేత



**బ్రహ్మంగారిమఠం,మేజర్‌న్యూస్ :** మండల కేంద్రంలోని జగద్గురువు శ్రీమద్విరాట్ పోతులూరి శ్రీ వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయం నందు ఆదివారం చంద్రగ్రహణం కారణంగా సాయంత్రం 7:00 నుంచి గుడి తలుపులు మూసివేస్తున్నట్లు మేనేజర్ ఈశ్వరయ్య చారి తెలిపారు. కమిషనర్ ఆదేశాల మేరకు ఆదివారం సాయంత్రం ఏడు గంటల తలుపులు మూసి తిరిగి సోమవారం ఉదయం ఏడు గంటల నుంచి యధావిదంగా గుడి తలుపులు తెరిచి శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి దర్శన భాగ్యం కలుగునని అలాగే స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తామని భక్తులు గమనించగలరు అని ఆయన అన్నారు.శ్రీ ఈశ్వరీ దేవి మఠం తలుపులు మూసివేస్తున్నట్లు ఈవో తెలిపారు. శ్రీ ఈశ్వరి దేవి మఠం మఠాధిపతి శ్రీ వీర శివకుమార్ స్వాములవారి ఆదేశాల మేరకు ఆదివారం రాత్రి 7:00 నుంచి ఆలయ తలుపులు మూసివేసి సోమవారం ఉదయం 7 గంటలకు పునః ప్రారంభం కానున్నట్లు తెలిపారు. భక్తులు గమనించగలరు అని ఈవో జగన్ మోహన్ రెడ్డి తెలిపారు.

# శిల్పారామంలో ఆదివారం ఆటవిడుపు



**కడప టౌన్, మేజర్‌న్యూస్ :** ఆట విడుపులో భాగంగా కడప శిల్పారామంలో సాంస్కృతిక కళా వేదిక మీద మిస్పా మూవీ మీడియా డైరెక్టర్ చిన్న తోట పద్మాకర్ వారి సహకారంతో కడప నగరానికి చెందిన కిషోర్ డాన్స్ బృందం వారు పల్లె జానపదాలు, శాస్త్రీయ నృత్యాలు, సినీ నృత్యాలుతో హోరెత్తించినాయి .నాటు నాటు,రాను బొంబాయి రాను బొంబాయి, మాస్ రాజ తదితర పాటలకు నర్తించారు.ప్రేక్షకులు తమ కరతాళ ధ్వనులతో ఉత్సాహం నింపారు. ఈ కార్యక్రమం శిల్పారామం పరిపాలన అధికారి ఎస్.కృష్ణ ప్రసాద్ పర్యవేక్షణలో నిర్వహించారు.

# నూతన ప్రాన్ బైట్ ఫ్రాంచైజ్ షాప్ ప్రారంభం

### రిబ్బన్ కట్ చేసి ప్రారంభించిన చైర్మన్ సుధాకర్, డాక్టర్ రవీంద్రారెడ్డిలు



**పులివెందుల మేజర్‌న్యూస్ :** పులివెందుల పట్టణంలోని శ్రీరామ హాల్ రోడ్డు సాయిబాబా స్కూల్ సమీపంలో వెంకట సాయి కాంప్లెక్స్ లో ఆదివారం ప్రాన్ బైట్ ఫ్రాంచెజ్ షాపును నూతనముగా ప్రోపరేటర్స్ ప్రసాద్ రెడ్డి, కృష్ణ కాంత్ రెడ్డి లు ఏర్పాటు చేశారు. ఈ షాప్ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిధులు డాక్టర్ రవీంద్రనాథ్ రెడ్డి,ఆల్ఫా మెరైన్ సంస్థ చైర్మన్ సుధాకర్ ముఖ్య అతిథులుగా పాల్గొని రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దుకాణానికి వచ్చే కస్టమర్లతో మర్యాదపూర్వకంగా మాట్లాడి వారి మన్ననలు పొందాలన్నారు. అప్పుడే వ్యాపారం అంతకు అంతా పెరుగుతుందన్నారు. ఈ సందర్భంగా ప్రొప్రైటర్స్ ప్రసాద్ రెడ్డి, కృష్ణ కాంత్ రెడ్డి లు మాట్లాడుతూ మా షాపులో ప్రాన్ బటర్నో, ప్రాన్ సమోసా, ఫిష్ ఫింగర్స్, ప్రాన్ నగ్గేట్స్, వంటి పలు రకాల ఐటమ్స్ లభిస్తాయి అన్నారు. వివరాల కొరకు 63 04 91 20 44 నంబర్ను సంప్రదించాలన్నారు.

# హిందూ ఐక్యవేదిక ఆధ్వర్యంలో జిల్లా ఉత్తమ ఉపధ్యాయులకు సన్మానం



**పులివెందుల మేజర్‌న్యూస్ :** దేశాన్ని తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమని మాజీ ఎంపీడీఓ రాఘవ రెడ్డి అన్నారు. పులివెందుల హిందూ ఐక్యవేదిక ఆధ్వర్యంలో కడప జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులుగ ఎన్నికఅయినా ఎన్ ఆర్ వి ప్రసాద రెడ్డి,పద్మనాభ రెడ్డి,భార్గవి ప్రియదర్శిని సన్మాన సందర్భంగా ఆదివారం విద్యాదరి పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ఉత్తమ ఉపాధ్యాయులను సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సమాజంలో అమ్మా, నాన్నల తర్వాత స్థానం గురువుకి ఇచ్చారని, గురువు గొప్పతనాన్ని డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ దేశానికి చాటి చెప్పారని, ఆయన చేసిన సేవలు మరువలేనివని కొనియాడారు.ఈ కార్యక్రమంలో బీజేపీ కళలు సంస్కృతి స్టేట్ కన్వీనర్ దాసరి భాను ప్రకాష్, రాష్ట్రయ స్వయం సేవక్ ఖండ ప్రముఖ పోచం రెడ్డి సర్వేశ్వర్ రెడ్డి,పులివెందుల హిందూ ఐక్యవేదిక కన్వీనర్ కోప్పల శ్రీనివాస్ రెడ్డి,ప్రభుత్వఉపధ్యాయులు హిందూ ఐక్యవేదిక సభ్యులు పాల్గొన్నారు